ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నిజామాబాద్
16
శనివారం 6 జనవరి 2018



శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.0 । కనిష్ఠం 15.5



నేడు కలెక్టర్ రామ్మోహన్ బాధ్యతల స్వీకరణ

- నేడు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న రామ్మోహన్
- పంచాయతీ రాజ్ శాఖలో శుక్రవారమే రిలీవ్
- కరీంనగర్ పూర్వ జిల్లాకు చెందిన రామ్మోహన్
- 20 ఏళ్ల పాటు వివిధ రాష్ట్రాలలో బాధ్యతల నిర్వహణ
- ప్రస్తుతం డిప్యూటేషన్‌పై సొంత రాష్ట్రంలో విధులు

.....వివరాలు 3లో..


ఆరుగాలం శ్రమ.. గిట్టుబాటు భ్రమ



- జిల్లాలో దయనీయంగా మారుతున్న పసుపు రైతు పరిస్థితి
- మద్దతు ధర లేని పంటలకు పెట్టుబడులు దక్కని వైనం
- పసుపునకు మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం
- అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నా.. దక్కని ఫలితం
- నేడు ఆలూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సదస్సు
- హాజరు కానున్న టీ పీసీసీ ప్రెసిడెంట్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి

14

మద్దతు ధరలేని పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు విక్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. మద్దతు ధరను కల్పించి తమను ఆదుకోవాలని రైతులు పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం దక్కడం లేదు. అందులో ప్రధానంగా పసుపు రైతులు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. మద్దతు ధర లేకపోవడంతో పసుపు పంటకు ఎప్పుడు ధర ఉంటుందో.. ఎప్పుడు పడిపోతుందో చెప్పలేని దుస్థితి నెలకొంది. రైతన్న ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే.. వ్యాపారులు ధర నిర్ణయించే పరిస్థితి కేవలం ఒక్క పసుపు పంటకు మాత్రమే ఉండడం శోచనీయం. పరిస్థితి ఇలాగే కొనసాగితే.. జిల్లాలోని ఆర్మూర్ ప్రాంతంలో అనాదిగా వస్తున్న పసుపు పంట సాగు ప్రశ్నార్థకంగా మారే అవకాశం లేకపోలేదు. కాగా.. మద్దతు ధర లేని పంటలకు గిట్టుబాటు ధర కోసం నేడు కాంగ్రెస్ పార్టీ ఆలూర్‌లో రైతు సదస్సు నిర్వహిస్తోంది.



పసుపును ఉడకబెడుతున్న రైతు (ఫైల్)

నాలుగో విడత మిషన్‌కు గ్రీన్ సిగ్నల్

....వివరాలు 14లో

- మిషన్ కాకతీయ నాలుగో విడతకు చెరువుల ఎంపిక
- రూ.17 కోట్లతో 59 చెరువుల పునరుద్ధరణకు నిర్ణయం
- జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాలో కొనసాగుతున్న రెండు, మూడో విడతల పనులు



కాందార్ మృతిపై స్వరం మార్చిన అధికారులు

7



- మృతిచెందిన సాయిలు అసలు కాందారే కాడట!
- కామారెడ్డి జిల్లా కాకీ వాగులో ఇసుక నిల్వలే లేవట
- ఇటుక ట్రాక్టర్ ఢీకొని మృతిచెందాడని స్పష్టీకరణ
- ఇసుక ట్రాక్టర్ వల్ల ప్రమాదం జరగలేదని వెల్లడి
- చేతులు దులుపుకునే యత్నంలో యంత్రాంగం

అక్రమ రిజిస్ట్రేషన్ బాధ్యులపై వేటు

- బోధన్ సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్
- నిందితుల అరెస్టుకు రంగం సిద్ధం -6లో

ఇంక్రిమెంట్లే ప్రామాణికం

- ఇంక్రిమెంట్లతోనే ప్రభుత్వ ఉద్యోగుల సేవలకు గుర్తింపు
- గాడితప్పితే ఇంక్రిమెంట్లలో కోత
- పనితనానికి నిదర్శనం ఇంక్రిమెంట్లే



ఇంక్రిమెంట్లను ఎప్పుడు నిలిపివేస్తారంటే..

ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే ఇంక్రిమెంట్లను నిలిపివేసే సందర్భాలూ ఉన్నాయి. ప్రతీ ఉద్యోగికి ప్రశంసలు, పనిష్మెంట్లు ఉంటాయి. తప్పుడు ప్రవర్తన విధి నిర్వహణలో అలసత్వం కారణంగా క్రమ శిక్షణ చర్యగా వార్షిక ఇంక్రిమెంట్‌ను రెండు రకాలుగా నిలిపివేయవచ్చు. ఎఫ్ఆర్ 24/1 ప్రకారం ఒక సంవత్సరం మాత్రమే నిలుపుదల చేసి తదుపరి ఇంక్రిమెంటు తేదినాడు ఇస్తారు. దీని వల్ల ఒక ఉద్యోగి ఏరియర్స్ పోగొట్టుకుంటాడు. విచారణ అధికారిని నియమించి ఉద్యోగి వాదన విని సాక్షదారనను బట్టి శాశ్వతంగా ఇంక్రిమెంటును తొలగిస్తారు. ఇంక్రిమెంట్లను పరిగణించని కాలం కూడా ఉంటుంది. జీత నష్టం సెలవులు ఇంక్రిమెంటుగా పరిగనించనించరు. సెలవు వాడుకున్న రోజులు ఇంక్రిమెంటు వాయిదాలో ఉంటుంది. ఏదైన వైద్య కారణాలు, శాస్త్ర సంకేతిక కారణాలు వాడుకున్నప్పుడు ఆరు నెలల వరకు సెలవు కాలాన్ని బట్టి ఇంక్రిమెంటుకు లెక్కించే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఆరు నెలల కంటే ఎక్కువగా వేతన నష్టం సెలవు వాడుకుంటే ప్రభుత్వానికి నివేదించి ఇంక్రిమెంటును పొందవచ్చు. ఇంక్రిమెంట్ల వల్ల వేతనాలు పెరగడంతో పాటు పదోన్నతుల సమయంలో కూడా పరిశీలించి అవకాశం ఉండడంతో ఉద్యోగులు ఇంక్రిమెంట్లతో ప్రత్యేక దృష్టి పెడుతారు.

ప్రభుత్వం రూపొందించిన విధానాలు..

ఉద్యోగం ఎదైనా ఏ హోదాలో ఉన్న వారు చేసిన సేవలను బట్టి వార్సిక ఇంక్రిమెంట్లు ఇస్తారు. ఇంక్రిమెంట్లు మంజూరు చేసే సమయంలో ఒక సంవత్సరం పాటు సక్రమంగా సేవలు అందిస్తేనే ఇంక్రి మెంట్ మంజూరు చేస్తారు. ఉద్యోగి పై పోలీసు చార్జీ షిట్, ఆరోపణలు ఉంటే తప్ప వార్షిక ఇంక్రిమెంటును అపడానికి విలులేదు. జీవో నంబర్ 212 తేది 16 మే 1961 ప్రకారం డ్రాయింగ్ అధికారి ఇంక్రిమెంట్ దృవీకరణ పత్రం ఫామ్-49 పై సంతకం చేసి వేతన బిల్లుతో జతపర్చకపోతే ఉద్యోగికి ఇంక్రిమెంటు చెల్లించరు. జీవో నంబర్ 133 ప్రకారం తేది 13 మే 1975 ప్రకారం ఉద్యోగి ఇంక్రిమెంటు తేది నెల మధ్యలో ఉంటే అదే నెల మొదటి తేదికి మారుస్తారు. ఒక వేల డీఎస్సీ ఉత్తర్వులు 378/74 ప్రకారం పనిష్మెంట్ కింద ఇంక్రిమెంటును నిలిపి వేసిన కేసులో ఆ కేసు ముగిసిన తర్వాత ఆ తేది నుంచి ఇంక్రిమెంటు మంజూరు చేస్తారు. ఉద్యోగి సెలవులో ఉన్నప్పుడు ఇంక్రిమెంటు మంజూరు చేయరు. డ్యూటీలో చేరిన తర్వాతే ఇస్తారు. ఉద్యోగి మొదటి వార్షిక ఇంక్రిమెంటు 12 నెలలు పూర్తి కాకుండానే మంజూరు చేస్తారు. నెల ఆఖరు రోజు సాయంత్రం నూతనంగా సర్వీస్‌లో చేరిన వారు తర్వాత నెల మొదటి తేది నుంచి వేతనానికి అర్హులు, వేతనం పొందిన నాటి నుంచి ఇంక్రిమెంటు ఇస్తారు. పదోన్నతి పథకం స్కేల్ మంజూరుగా ఇంక్రిమెంట్ కాలాన్ని పరిగణలోకి తీసుకుంటారు.

ఎఫ్ఆర్-22(ఏ)(1) : అదనపు బాధ్యత గల పోస్టులో నియమితులైనప్పుడు నూతన స్కేల్‌లోని తదుపరి స్టేజి వద్ద వేతన స్తీరికరణ జరుగుతుంది. అలాంటి వేతన స్థిరికరణ జరిగిన తేది నుంచి 12 నెలల సర్వీస్ నిండిన తర్వాత ఇంక్రిమెంటు ఇస్తారు.

ఎఫ్ఆర్-22 (ఏ)(2) : అదనపు బాధ్యత లేనిపోస్టునందు నియమించబడినప్పుడు నూతన స్కేల్‌లోని దిగువ స్టేజి వద్ద వేతన స్థిరికరణ జరుగుతుంది. అయితే (ఏ) పాత స్కేలులోని మూల వేతనానికి సమానమైన స్టేజి నూతన స్కేలులో ఉంటే ఆ సమాన స్టేజి వద్దనే వేతన స్థిరికరణ జరుగుతుంది. పాత ఇంక్రిమెంటు తేదినే కొనసాగుతుంది. ఉదాహరణ రూ.5,470-12,385 స్కేలులో రూ.7,385 వేతనం పొందుతున్న ఉద్యోగి రూ.7,200-16,925లు స్కేలుతో నియమితులైతే అతని వేతనం రూ.7,385 వద్దనే స్థిరీకరిస్తారు. (బి) ఒక వేల పాత స్కేలులోని మూల వేతనానికి సమానమైన స్టేజి లేకుండా దిగువ స్టేజి వద్ద వేతన స్థిరికరణ జరుగుతుంది.

ఎఫ్ఆర్-22(బీ) : ఈ నిబంధనల ప్రకారంవేతన స్థిరీకరణ రెండు విధాలుగా చేయవచ్చు. వాస్తవ ప్రమోషన్ తేది లేక ప్రమోషన్ తర్వాత కింది పోస్టులోని తర్వాత ఇంక్రిమెంటు తేది అయిన వేతనం స్థిరీకరణ చేయవచ్చు. జీవో ఎంఎస్ నెంబర్ 145 తేది 19 మే2009 ప్రకారం ఉద్యోగి ఎటువంటి ఆప్షన్ ఇవ్వకుండానే ఉద్యోగికి ప్రయోజనకరమైన విదంగా ప్రమోషన్ తేది లేకా, ఇంక్రిమెంటు తేదిలో దేనినైన వేతన నిర్ణయం చేయాలి. ఉదాహరణ రూ.10,900ల - 31,550 స్కేలులో రూ.14,400ల వేతనం పొందుతూ పదోన్నతి పొందితే పదోన్నతి పొందిన రోజున వేతనం రూ.14,860లుగా ఎఫ్ఆర్ 22(ఏ)(10) ప్రకారం నిర్ణయించిన తర్వాత ఇంక్రిమెంటు తేదినాటికి ఒక నోషనల్ ఇంక్రిమెంటు రూ.240 కలిపి వేతనాన్ని రూ.14, 860-39,540 స్కేలులో తదుపరి స్టేజి వద్ద అంటే రూ.15,700గా స్థిరీకరిస్తారు.

> “ ఉద్యోగులు తమ విధులు సక్రమంగా నిర్వహించిన వారికి ప్రభుత్వం ఇంక్రిమెంట్లతో గుర్తిస్తుంది. ఇంక్రిమెంట్లు వస్తేనే ఆకర్షణీయమైన వేతనం పెరుగుతుంది. ఇంక్రిమెంట్లు లేకుంటే పని తీరు సరిగా లేదని విమర్శలు వస్తాయి. ప్రభుత్వం ఇంక్రిమెంట్ల కోసం పలు విధివిధానాలను పరిగణలోకి తీసుకుంటుంది. సరైన పని తీరు లేకుంటే ఇచ్చిన ఇంక్రిమెంట్లలోనే కోతలు పెడుతారు. ఇంక్రిమెంట్లు ఇవ్వడానికి ప్రధానంగా ఒక వేతన స్కేల్‌లో ఉద్యోగి చేసిన విధుల కాలాన్ని, వేతన నష్టపు సెలవులు కాకుండా అన్ని రకాల సెలవులు పరిగనలోకి తీసుకుంటారు. డిప్యూటేషన్ పని చేసిన కాలంతో పాటు అనుమతించిన జాయినింగ్ కాలాన్ని కూడా లెక్కలోకి తీసుకుంటారు. డిప్యూటేషన్ పోస్టును గడిపిన కాలం కింద ఇంక్రిమెంటును కూడా పరిగణిస్తారు. ఉద్యోగం చేస్తూ పొందిన శిక్షణ కాలం ఉద్యోగంలో ప్రశంసల ప్రభావం కూడా ఇంక్రిమెంట్లకు అనుకూలిస్తాయి.
>
> -కామారెడ్డి, జనవరి 5 ”



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

శాంతిభద్రతల కోసం నిరంతర నిఘా

» శ్రీధర్‌కుమార్, ఎస్‌హెచ్‌వో, కామారెడ్డి పట్టణం



ఆంధ్రజ్యోతి : కామారెడ్డి పట్టణంలో శాంతి భద్రతల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్‌హెచ్‌వో : నిరంతరంనిఘాఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి : దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్‌హెచ్‌వో : అర్ధరాత్రి, తెల్లవారు జామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. మధ్యాహ్నం వేళలో కూడా కొన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ కార్యక్రమాన్ని మఫ్టీలో నిర్వహిస్తున్నాం. పట్టణంలోని ప్రధాన కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాం. మరి కొన్ని కాలనీల్లో త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం.

ఆంధ్రజ్యోతి : ట్రాఫిక్ ఇబ్బందులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్‌హెచ్‌వో : కామారెడ్డి జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ సమస్య పెరిగింది. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేశాం. త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు దుకాణాల ఎదుట నిలుపకుండా ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేశాం. సుభాష్ రోడ్డులో ద్విచక్ర వాహనాలకు అనుమతి ఇచ్చి ఆటోలు, పెద్ద వాహనాలు తిరుగకుండా ట్రాఫిక్ బోర్డులను ఏర్పాటు చేశాం. పండ్ల బండ్ల వ్యాపారులు గతంలో రోడ్ల మధ్యలో పండ్లను విక్రయించేవారు. వారికి ప్రత్యేక పార్కింగ్ స్థలాలను గుర్తించాం.

ఆంధ్రజ్యోతి : షీటీమ్స్‌తో ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నారా?

ఎస్‌హెచ్‌వో : షీటీమ్స్ ఏర్పాటుతో మహిళలకు, విద్యార్థినిలకు ఆకతాయిల బేడద తగ్గింది. ఎవరైన ఆకతాయిలు వేదింపులకు పాల్పడితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నాం. షీ టీమ్స్ ఏర్పాటుతో ప్రయోజనం ఉంది.

ఆంధ్రజ్యోతి : పేకాట నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్‌హెచ్‌వో : పట్టణంలో పేకాట నిర్మూలనకు ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటు చేశాం. ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నాం. పట్టణంలో పేకాట అడుతున్నట్లు తమ దృష్టికి రాలేదు. పేకాట అడుతున్న సమాచారం ఉంటే పట్టణ పోలీసులకు సమాచారం అందిస్తే వారి పేర్లనుగోప్యంగా ఉంచి పేకాట అడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి : అక్రమ గుట్కా వ్యాపారంపై చర్యలు తీసుకుంటున్నారా?

ఎస్‌హెచ్‌వో : కామారెడ్డి పట్టణంలో అక్రమ గుట్కా వ్యాపారం సాగుతున్నట్లు తమ దృష్టికి రావడంతో నిఘా ఏర్పాటు చేసి ఆక్రమ గుట్కా వ్యాపారం నిర్వహిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసి రిమాండుకు పంపాం. 4 లక్షల విలువచేసే గుట్కా ప్యాకేట్లను గత నెలలో స్వాధీనం చేసుకున్నాం. గుట్కా ఆక్రమ వ్యాపారం జరగకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేశాం. గుట్కా వ్యాపారం నిర్వహించవద్దని వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించాం.

-కామారెడ్డి, జనవరి 5

లీడర్ వాయిస్..

ప్రమోషన్లు ఇవ్వాలి

» కృష్ణాగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు



గత పదేళ్లుగా ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ల అర్హతలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రమోషన్లు ఇవ్వాలి. అంతేగాకుండా క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చూడాలి. ఇందు కోసం తాను సంఘం తరపున కృషి చేస్తున్నాను. ఎంతో మంది నిరుపేదలకు ఉపాధి కల్పిస్తున్న మాకు పూర్తి స్థాయిలో ఉద్యోగ భద్రత లేకుండా దిన దినగండంగా పనిచేస్తున్నాం. పూర్తి స్థాయిలో ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఉపాధి సిబ్బందిని అందరిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి. -కామారెడ్డి, జనవరి 5

ఆధ్యాత్మికం..

బొట్టు ఏ వేలితో పెట్టుకోవాలి

బొట్టును ఏ వేలితో పెట్టుకోవాలని చాలా మంది తర్జనభర్జన పడుతుంటారు. కొందరు ఈ వేలితో అంటే మరికొందరు ఆ వేలితో బొట్టు పెట్టుకోవాలని అనుమానాలు వ్యక్తం చేస్తుంటారు. అయితే మనిషి తన చేతికి ఉన్న 4 వేళ్లతో ఏ వేలితోనైనా బొట్టు పెట్టుకోవచ్చు. ఒక్కో వేలికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అందులో ఉంగరపు వేలితో బొట్టు పెట్టుకుంటే శాంతి, ప్రశాంతత చెందుతుంది. నడి వేలితో పెట్టుకుంటే ఆయువు సంవృద్ధి చెందుతుంది. బొటన వేలితో పెట్టుకుంటే భక్తి, ముక్తి కలుగుతాయి. -కామారెడ్డి, జనవరి 5

'టీఆర్ఎస్' గ్రామంగా డొంకేశ్వర్ గ్రామస్తుల తీర్మానం

● అన్ని కులాలు మద్దతిస్తున్నట్లు ప్రకటన ● పార్టీ కండువా వేసుకున్న వీడీసీ

నందిపేట, జనవరి 5: మండలంలోని అందరిచూపు డొంకేశ్వర్ గ్రామం వైపు మళ్లింది. అన్ని కులాలు రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లు మూకుమ్మడిగా తీర్మానించారు. అంతటితో ఆగకుండా టీఆర్ఎస్ పార్టీ కండువాను వేసుకున్నారు. గ్రామ అభివృద్ధే ముఖ్యమంటూ ప్రకటించారు. తీర్మాణం కాపీని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి అందజేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నందిపేట మండలంలోని డొంకేశ్వర్ గ్రామంలో ఇటీవల జరిగిన మన ఊరు- మన ఎంపీ కార్యక్రమానికి ఎంపీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. గ్రామస్తుల వినతి మేరకు సుమారు రూ.3 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని హైదరాబాద్‌లో డొంకేశ్వర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కుల సంఘాల భవనాల నిర్మాణానికి, అలాగే ఎత్తిపోతల పథకం మరమ్మతులకు, గ్రామం నడిబొడ్డున సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డు, రైతుల సంఘాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు మూకుమ్మడిగా టీఆర్ఎస్‌లో చేరారు. గ్రామ మద్దతు టీఆర్‌కే అంటూ ప్రకటించారు. గ్రామంలోని అన్ని కుల సంఘాలు, యువజన సంఘాలు టీఆర్ఎస్ తీర్థం తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అలాగే జిల్లా అభివృద్ధికి ఎంపీ కల్వకుంట్ల కవిత, నియోజక అభివృద్ధికి ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. టీఆర్ఎస్‌లో చేరిన వారిలో నాయకపోడు, మాల, మాదిగ, యాదవ, పద్మశాలి, మున్నూరు కాపు, ముదిరాజ్ సంఘాల నాయకులతో పాటు సర్పంచ్, ఉప సర్పంచ్, లిఫ్ట్ చైర్మెన్, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులకు కండువా వేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నేడు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న రామ్మోహన్‌రావు

నిజామాబాద్, జనవరి 5: జిల్లా కలెక్టర్‌గా శనివారం ఎం.రామ్మోహన్‌రావు బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి నుంచి బాధ్యతలు తీసుకోను న్నారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో జాయింట్ సెక్రెటరీగా పనిచేస్తున్న ఆయనను జిల్లా కలెక్టర్‌గా మూడు రోజులక్రితం ప్రభుత్వం నియమించింది. పంచాయతీ రాజ్‌శాఖలో శుక్రవారం రిలీవ్ అయిన ఆయన నేడు కలెక్టరేట్‌లో బాధ్యతలను తీసుకోనున్నారు. కేంద్రపాలిత సర్వీసులకు చెందిన ఆయన గోవా, పాండిచ్చేరి, మిజోరాం ప్రాంతాల్లో పనిచేశారు. కరీంనగర్ పూర్వ జిల్లాకు చెందిన రామ్మోహన్‌రావు వ్యవసాయ విద్యలో ఎంఎస్సీ చదివారు.

వెల్‌నెస్ సెంటర్ కోసం భవనాలను పరిశీలించిన సీఈవో

● సీఈవో పద్మకు స్వాగతం పలికిన టీఎన్‌జీవోస్ నాయకులు, ఉద్యోగులు, జర్నలిస్టులు

సుభాష్‌నగర్, జనవరి 5: ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్యం కోసం ఉమ్మడి జిల్లాల పరిధిలో త్వరలో నగరంలో వెల్‌నెస్ సెంటర్ ప్రారంభిస్తామని వెల్‌నెస్ సెంటర్ సీఈవో కల్వకుంట్ల పద్మ తెలిపారు. నగరంలోని రెవెన్యూ అతిథి గృహాన్ని ఆమె పరిశీలించారు. ప్రతీ గది తిరుగుతూ వెల్‌నెస్ సెంటర్‌కు సరిపోతుందో లేదో పరిశీలించారు. సెంటర్‌కు 4వేల నుంచి 6వేల స్క్వేర్ ఫీట్స్ వరకు అవసరం పడుతుందని, రెవెన్యూ భవనం చిన్నగా ఉందని రెవెన్యూ భవనం పైన ఉన్న ట్రైనింగ్ సెంటర్ వెల్‌నెస్ సెంటర్‌కి ఇస్తే రెవెన్యూ అతిథి గృహం వెల్‌నెస్ సెంటర్‌కు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ సెంటర్ ఏర్పడితే ఉద్యోగులకు, జర్నలిస్టులకు, రిటైర్డ్ ఉద్యోగులకు చిన్నచిన్న జబ్బుల నుంచి క్యాన్సర్ లాంటి పెద్ద జబ్బుల వరకు అన్నింటికీ ఉచితంగా వైద్యం చేస్తారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్యంతో పాటు ఉచిత మందులను ఇస్తామన్నారు. దీర్ఘకాల వ్యాధిగ్రస్తులైన మధుమేహం, రక్తపోటు వంటి వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నామని చెప్పారు. అంతకుముందు ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌కి చేరుకున్న పద్మకు టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, నాయకులు అమృత్, దయానంద్, సుమన్, శ్రీనివాస్, జర్నలిస్టు నాయకులు అంగిరేకుల సాయిలు, సుభాష్, రాజేష్, శేఖర్, ప్రసాద్, మోహన్, ఇతర నాయకులు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు త్వరగా వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఈవో పద్మకు విన్నవించారు.



వెల్‌నెస్ సెంటర్ కోసం భవనాలను పరిశీలిస్తున్న సీఈవో పద్మ

జాతీయస్థాయి నెట్‌బాల్ టోర్నీకి సుద్దులం విద్యార్థిని

డిచ్‌పల్లి, జనవరి 5: జాతీయ స్థాయి అండర్-14 నెట్‌బాల్ టోర్నమెంట్‌కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దులం గ్రామనికి చెందిన 9వ తరగతి విద్యార్థిని కోటగిరి భవాని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ శనివారం తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో భవాని కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ సందర్భంగా భవానిని సర్పంచ్ మోహన్, ఎంపీటీసీ ప్రవీణ్, ఉప సర్పంచ్ శ్రావణ్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ దాసు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సంజీవ్‌రెడ్డి, వాసంతి, తదితరులు అభినందించారు.

'ఉద్యమాల స్ఫూర్తితో ముందుకు సాగాలి'

డిచ్‌పల్లి, జనవరి 5: విద్యార్థుల ఉద్యమ స్ఫూర్తితోనే పీడీఎస్‌యూ నాయకులు ముందుకు సాగాలని, నిజామాబాద్ జిల్లా ఉద్యమాలకు కేంద్రంగా మారిందని పీడీఎస్‌యూ ప్రతినిధులు పేర్కొన్నారు. టీయూలో శుక్రవారం పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని పిలుపు నివ్వగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల్ హాజరై మాట్లాడారు. త్యాగాలతో ముందుకు సాగుతున్న పీడీఎస్‌యూ జంపాల చంద్రశేఖర్‌తోనే నిజామాబాద్ జిల్లాలో పురుడుపోసుకుందని రెండో మహాసభలు వచ్చే నెల 9,10,11 తేదీలలో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. విద్యార్థి లోకానికి దిశ, దశ నిర్దేశించే విధంగా ఈ మహాసభలు ఉండాలని రాష్ట్ర ప్రధానకార్యదర్శి నర్సయ్య, కోశాధికారి భాస్కర్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్, కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, టీయూ ప్రొఫెసర్ కనకయ్య, పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రతినిధులు పరశురాం, విజయ్, నాగరాజు, సిద్దలక్ష్మి, విశ్వనాథ్, శ్రీకాంత్, శివకుమార్, సతీష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

'న్యాయవాదుల ప్రయోజనాల కోసం నిరంతర కృషి'

ఖిల్లా, జనవరి 5: న్యాయవాదుల ఆర్థిక, ఆరోగ్య, భద్రతతో పాటు న్యాయవాద వృత్తిని కాపాడుకోవడం అనే నాలుగు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయసేవా సదన్‌లో నిర్వహించిన న్యాయవాదుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయవాద వృత్తికి ప్రమాదకరంగా తయారు చేసిన క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ సెక్షన్ 41 ఏ రద్దుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. న్యాయవాదులందరికీ ఉచిత ఆరోగ్య సేవలు అందించాలని ప్రతి న్యాయవాదికి ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు తెలిపారు. ఒకవేళ న్యాయవాదులు వృత్తి నుంచి విరమించుకుంటే భవిష్యత్తు కాలానికి సరిపడా ఆర్థిక భృతిని అందజేయాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. రైతులపై దాడులుచేసిన వారిని శిక్షించడానికి ప్రత్యేక చట్టం రూపొందించారని అదే విధంగా న్యాయవాదుల వృత్తిని రక్షించడానికి వారి భద్రతకు నూతన చట్టం అవసరాన్ని తెలిపారు. ఈ సమావేశంలో బోధన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్‌ల అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయి, వెంకట్, రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,600
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,300
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : అమెజాన్ అనకొండ - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : టూ కంట్రీస్ - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : హలో - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఎంసీఏ - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : టైగర్ జిందా హై (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : ఒక్కక్షణం - 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఒక్కక్షణం - 10.40
ఎంసీఏ - 1.30, 4.20, 7.15, 10.10
స్క్రీన్ 2 - టైగర్ జిందా హై (హిందీ) - 10.30, 1.30, 7.30
ఒక్కక్షణం - 4.30, 10.30
స్క్రీన్3 - ఇన్‌సిడస్ (ఇంగ్లీష్) 11.00,10.20
టూ కంట్రీస్- 4.30
హలో - 1.50, 7.40,

పాఠశాలలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకుడు

ఆర్మూర్ రూరల్, జనవరి 5: మండలంలోని వివిధ పాఠశాలలను శుక్రవారం రాష్ట్ర పరిశీలకుడు వెంకటరామ జారెడ్డి పరిశీలించారు. పెర్కిట్ మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఎల్‌ఈపీ కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పత్తేపూర్ పాఠశాలలో సీ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్‌కు మార్పు చెందిన విద్యార్థుల వివరాల ను అడిగి తెల్సుకున్నారు. కోమన్‌పల్లి ఉన్నత పాఠశాలలో అంత్య పరీక్షా పత్రాలను పరిశీలించారు. ఆయనవెంట ఎంఈవో రాజ్‌గంగారాం ఉన్నారు.

సంక్షిప్తంగా..

నేడు మానిక్‌బండార్‌లో మన ఊరు-మన ఎంపీ

నందిపేట, జనవరి 5: మాక్లూర్ మండలంలోని మానిక్‌బండార్ గ్రామంలో శనివారం మన ఊరు-మన ఎంపీ కార్యక్రమం జరుగుతుందని మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మాస్త ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి వస్తున్నట్లు చెప్పారు. మన ఊరు-మన ఎంపీ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలని అధ్యక్షుడు మాస్త ప్రభాకర్ కోరారు.

ఆర్టీసీ ఈయూ ధర్నా

ఆర్మూర్, జనవరి 5: ఎంవీ యాక్ట్ సవరణ బిల్లు 2017ను వ్యతిరేకిస్తూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్మూర్ డిపో ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ప్రజా రవాణా సంస్థలైన ఆర్టీసీను నిర్వీర్యం చేసే బిల్లును వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి అహ్మద్, డిపో కార్యదర్శి అర్గుల్ రమేష్ డిమాండ్ చేశారు. రాజ్యసభలో బిల్లు పాసైతే ఆర్టీసీ ఆదాయానికి గండిపడడమేగాక, ప్రజలకు రవాణా సౌకర్యం దూరమవుతుందని, కార్మికులు రోడ్డున పడతారన్నారు. ధర్నాలో గ్యారేజీ కార్యదర్శి సతీష్‌బదామి, అసిస్టెంట్ కార్యదర్శులు బాలాజీ, గోవర్దన్, మల్లన్న, రఫీ, మహమూద్, కేవీస్‌నారాయణ, ఎంఎస్‌కుమార్, దామోదర్, శ్రీను పాల్గొన్నారు.

'రైతులకు సురేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి'

ఆర్మూర్ రూరల్, జనవరి 5: ఎర్రజొన్న బకాయిలు ఇప్పించలేని మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని ఏఎంసీ వైస్ చైర్మన్ ఇట్టెడి లింగారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు కలిగోట గంగాధర్, అర్గుల్ సురేష్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ మార్కెట్ యార్డులో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు వారిపై కపట ప్రేమను ఒలక బోస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వారికి చేతకాక ఎర్రజొన్న బకాయిలు ఇప్పించలేదన్నారు. తమ నాయకుడు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి 11 కోట్ల రూపాయల బకాయిలు ఇప్పించారని వారన్నారు. సాయారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, ఎన్‌పీ నర్సారెడ్డి, టి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా సునీత

ఆర్మూర్ రూరల్, జనవరి 5: బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బండి సునీత నియమితులయ్యారు. నియామక పత్రాన్ని శుక్రవారం నియోజకవర్గ కన్వీనర్ నూతన శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆలూర్ భూమేశ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రోహిత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగామోహన్, ముత్యం రెడ్డి, దళిత మోర్చ అధ్యక్షుడు సుంకరి వినోద్, రాజేందర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యతో సరస్వతీనగర్ కాలనీవాసుల సతమతం

» ఇళ్ల మధ్యనే నిలుస్తున్న మురుగునీరు » ఇబ్బందులుపడుతున్న కాలనీవాసులు


మురుగుకాలువ లేక రోడ్డుపై పారుతున్న నీరు


నీటి సరఫరా లేక వృథాగా ఉన్న మినీట్యాంకు

ఆర్మూర్ రూరల్, జనవరి 5: మండలంలోని మామిడిపల్లి సరస్వతీనగర్ కాలనీవాసులకు డ్రైనేజీ పెద్ద సమస్యగా మారింది. గతంలో వేసిన లే అవుట్ ప్రణాళిక ప్రకారం లేకపోవడంతో మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేకుండా పోయింది. మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీలు నిర్మించకపోవడంతో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో నిలిచి కుంటలను తలపిస్తోంది. డ్రైనేజీ నీరు ఇళ్ల ముందరే నిలుస్తుండడంతో దోమలు వ్యాప్తి చెందడమే కాకుండా, దుర్గంధం వెదజల్లుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పాలకవర్గం కొంత వరకు డ్రైనేజీలను నిర్మించినప్పటికీ పలుచోట్ల డ్రైనేజీలు నిర్మించాల్సి ఉంది. సక్రమంగా ఇంటి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ తమ సమస్యలను ప్రజాప్రతినిధులు పరిష్కరించలేదని కాలనీవాసులు వాపోతున్నారు. దీనికి తోడు కాలనీలో నీటి సమస్య అధికంగా ఉంది. గతంలో కాలనీకి మినీవాటర్ ట్యాంకు ద్వారా నీటి సదుపాయం ఉండేది. కొంతకాలంగా ట్యాంకులోకి నీరు సరఫరా కావడంలేదు. దీంతో పేదప్రజల నిత్యావసరాలకు నీరు లభించడం కష్టంగా మారింది. అలాగే కాలనీలో సీసీ రోడ్లు నిర్మించలేదు. చిన్నపాటి వర్షాలకు రోడ్లు బురదమయంగా మారడంతో కాలనీవాసులకు అవస్థలు తప్పడంలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నిధుల లేమి ప్రధాన సమస్య



కాలనీలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉంది. మండల నిధులు అంతగా రావడంలేదు. కాలనీవాసుల సమస్యలను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తా. అభివృద్ధికి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల సహకారం కోరుతాం. డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం.

- కాశీరాం, ఎంపీటీసీ

'ఇసుకాసురులను కఠినంగా శిక్షించాలి'

నందిపేట, జనవరి 5: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగావ్ వీఆర్‌ఏ సాయిలును హత్య చేసిన ఇసుకాసురులను కఠినంగా శిక్షించాలని శుక్రవారం తహసీల్దార్ ఉమాకాంత్‌రావుకు వీఆర్‌ఏలు వినతిపత్రం సమర్పించారు. ముందుగా కారేగాం వీఆర్‌ఏ సాయిలు మృతికి నిరసనగా ఆందోళన చేపట్టారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షుడు వేముల సాయన్న, ప్రధాన కార్యదర్శి కదం రాజేందర్, ఉపాధ్యక్షుడు రాజుల శంకర్, కోశాధికారి నీరడి సాయన్న, సంయుక్త కార్యదర్శి జి.సాగర్, సలహాదారులు నమ్ముల సాయన్న, ఉప్పు చిన్న సాయన్న, నీరడి లింగన్న, బొగ్గుల గంగారాం, పిప్పెర రాజన్న, ఎస్‌కే.పాష తదితరులున్నారు.

ఆర్మూర్ అర్బన్, జనవరి 5: కాందార్ సాయిలు మృతికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ వీఆర్‌ఏ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాయంలో ఆర్‌ఐ గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. పిట్లం మండలం కారేగావ్ సమీపంలో కాందార్ సాయిలు ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో మృతిచెందారన్నారు. ప్రమాదానికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలన్నారు. ట్రాక్టర్ యజమాని ఎంతటివారైనా కేసు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు రాజు, మోహన్, మణి, పవన్ పాల్గొన్నారు.

'రాజకీయాలకు అతీతంగా రైతులు ఆలూర్‌కు తరలిరావాలి'

» రాజారాం యాదవ్



విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు రాజారాం యాదవ్

మోర్తాడ్, జనవరి 5: ఆర్మూర్ మండలం ఆలూర్‌లో శనివారం జరుగనున్న రైతు ముఖాముఖి కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా రైతులు తరలిరావాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు రాజారాం యాదవ్ కోరారు. శుక్రవారం మోర్తాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రైతులు పండిస్తున్న పసుపు, ఎర్రజొన్న పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రాంత రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఈరవత్రి అనిల్, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారని తెలిపా రు. ప్రభుత్వం పసుపు, ఎర్రజొన్నలతోపాటు ఇతర పంటలకు కూడా మద్దతు ధర ప్రకటించాలని ఆయన డిమండ్ చేశారు. ఆర్మూర్, బా ల్కొండ నియోజకవర్గాల్లో పసుపు, ఎర్రజొన్న పంటలను ఎక్కువగా పండిస్తారని, అయితే రైతులు మద్దతు ధర లేక నష్టపోతున్నారని, దళారులు కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పసుపునకు మద్దతు ధర ప్రకటించారని, ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు పదహారువేల రూపాయలు చెల్లించారని గుర్తుచేశారు. రానున్న కాంగ్రెస్ పాలనలో రైతులకు మద్దతు ధర ప్రకటిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. మోతె నుంచి మట్టిని తీసుకువెళ్లి ఏం చేశారని, అంకాపూర్‌ను సందర్శించి అన్ని గ్రామాలను అంకాపూర్‌లాగా తీర్చి దిద్దుతామని చెప్పిన కేసీఆర్ ఇంతవరకు చేసిందేమీ లేదని అన్నారు. ముఖాముఖి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల రైతులు తరలిరావాలని రాజారాం యాదవ్ కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎంఏ అజీజ్, కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, శివలింగు శ్రీనివాస్, జావిద్, మోత్కు భూమన్న, రాజశేఖర్ రెడ్డి, సతీష్, సుదీర్, వై.శ్రీకాంత్‌రెడ్డి, నందం గౌడ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మార్చి నెలాఖరునాటికి వందశాతం పన్ను వసూలు లక్ష్యం


దామోదర్, ఈవోపీఆర్డీ, ఆర్మూర్

ఆంధ్రజ్యోతి: మండలంలోని గ్రామాల్లో ఇంటిపన్నుల వసూళ్లు ఎలా ఉన్నాయి?

ఈవోపీఆర్డీ: ఇప్పటివరకు కోటి 28 లక్షల 30 వేల 647 రూపాయలు వసూలైంది. మార్చి నెలాఖరునాటికి వందశాతం వసూలుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఆంధ్రజ్యోతి: 14వ ఆర్థిక సంఘం నిధులు ఎన్ని మంజూరయ్యాయి?

ఈవోపీఆర్డీ: మొదటి విడతలో కోటి 61 లక్షల 89 వేల 148 రూపాయల నిధులు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: గ్రామసభల్లో ఏయే అంశాలపై ప్రస్తావిస్తున్నారు?

ఈవోపీఆర్డీ: మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న సభల్లో తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు, రోడ్లు, మురికి కాలువలు, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, అభివృద్ధి పనులను గుర్తించి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతోంది.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో తాగునీటి సమస్యలున్నాయా?

ఈవోపీఆర్డీ: ప్రస్తుతానికి గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేదు. వేసవిలో ఏర్పడనున్న నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం.

- ఆర్మూర్ రూరల్

లెన్స్ స్టోరీ

రోడ్డును బాగుచేయాలి


గుంతలు పడిన మట్టిరోడ్డు

ఆర్మూర్ మండలం మామిడిపల్లి చౌరస్తా నుంచి జ్ఞానజ్యోతి హైస్కూల్ వైపు వెళ్లే రోడ్డు పూర్తిగా చెడిపోయి గుంతలుగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త కాలనీలు ఏర్పడి రవాణా పెరుగుతున్నప్పటికీ గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తన నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ రోడ్డును సీసీ రోడ్డు వేయించాలని కోరుతున్నారు.

- ఆర్మూర్ రూరల్

ఆర్మూర్

ఆర్మూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్ అర్బన్, జనవరి 5: దనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆర్మూర్ పట్టణం రాంనగర్ రామాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలో పాల్గొని కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. గోదాదేవికి మంగళహారతులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగామోహన్‌చక్రు, కౌన్సిలర్ గుద్దెటి రమేష్, నర్సయ్య, సుధాకర్, భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

దుర్గామాత షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



దుర్గామాత షెడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

నంది పేట: మండల కేంద్రంలోని పాతూర్‌లో శ్రీ ఓంకార రూపిణి దుర్గామాత షెడ్డు నిర్మాణం పనులను శుక్రవారం శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు శ్రీ మంగి రాములు మహరాజ్ ప్రారంభించారు. సుమారు రూ. 14 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని, ఓంకార రూపిణి దుర్గామాత యూత్ వద్ద రూ.5 లక్షలు నగదు ఉండగా, మిగిలిన వాటికి దాతలు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రవికుమార్, వార్డు సభ్యులు వాసరి రాంచందర్, ఓంకార రూపిణి దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు మంతెన ముత్యం, బర్కి లింగం, బంగ్ల ప్రవీణ్, బొర్ర సురేష్, నడ్కుడ భూమన్న, భోజన్న, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

వీరభద్ర యూత్ నూతన కార్యవర్గం

ఆర్మూర్ అర్బన్, జనవరి 5: పట్టణంలోని రాజారాంనగర్‌లో శుక్రవారం వీరభద్ర యూత్ వార్షికోత్సవం సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్యాల సత్యం, ఉపాధ్యక్షుడిగా ఆగుల్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా మిట్టపల్ల సంజీవ్, సహాయ కార్యదర్శిగా ఆగుల కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బద్రి, రాజు, సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమస్యలపై గ్రామసభల్లో ప్రజల నుంచి వినతులు

జక్రాన్‌పల్లి, జనవరి 5: పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ప్రజలు అధికారులకు విన్నవించారు. శుక్రవారం మునిపల్లి, చింతలూరు, కొలిప్యాక్, నారాయణపేట్ గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ప్రజలు గ్రామసభలో విన్నవించారు. ఈ సభలో సర్పంచ్‌లు బాయి సాయన్న, శోభ, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలి: రాజగల్ల

మోపాల్, జనవరి 5: మాదిగ కులస్తులపై కక్ష సాధింపు చర్యగానే కేసీఆర్ ప్రభుత్వం మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేసిందని, వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. శుక్ర వారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగల్ల శ్యాం మండల కేంద్రంలో మాట్లాడారు. 23 ఏళ్లుగా శాంతియుతంగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ పోరాటం చేస్తున్నారని తెలిపారు. మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం టీఆర్ఎస్‌కు సిగ్గుచేటన్నారు. మోపాల్ మండల అధ్యక్షుడు దమ్మిడి గంగారాం, వినోద్, పెద్ద గంగారాం, సాయిలు, రాజన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాభివృద్ధికి సహకరించాలి'

ధర్పల్లి, జనవరి 5: గ్రామాభివృద్ధికి సహకరించాలని సితాయిపేట్ సర్పంచ్ భూమేశ్ గ్రామస్థులను కోరారు. శుక్ర వారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు.. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఉపసర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ మోహన్‌లాల్, విండో డైరెక్టర్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్‌పై దాడికి ఖండన

నిజామాబాద్ రూరల్, జనవరి 5: కామారెడ్డి జిల్లా పొతంగల్ బిల్ కలెక్టర్ హకీల్‌పై దాడిని నిరసిస్తూ రూరల్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శించారు. శుక్రవారం రూరల్ మండలంలో జరిగే గ్రామసభలను బాయ్‌కాట్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ధర్నాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు.

భూ శుద్ధిని సమీక్షించిన డీఆర్వో

ధర్పల్లి, జనవరి 5: మండలంలో చేపట్టిన భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని డీఆర్వో వినోద్‌కుమార్ శుక్రవారం సమీక్షించారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించాను. ప్రభుత్వ భూములకు సంబంధించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. తహసీల్దార్ రమేష్, డీటీ మధు, ఆర్.శ్రీనివాస్, వీఆర్వోలు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించిన తర్వాతనే రోడ్డు నిర్మాణ పనులు

▸▸ వంతెన రోడ్డు నిర్మాణానికి భూముల పరిశీలన

నందిపేట, జనవరి 5: మండలంలో గోదావరి నదిపై నిర్మిస్తున్న పంచగుడి-ఉమ్మెడ వంతెన నిర్మాణం పనులు, అలాగే రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూములను శుక్రవారం నిర్మల్, భైంసా ఆర్ అండ్ బీ అధికారులు, నందిపేట మండల రెవెన్యూ అధికారులు పరిశీలించారు. రూ.108 కోట్లతో వంతెన నిర్మాణం పనులు జరుగుతున్నాయని, పట్టాదారులకు పరిహారం చెల్లించిన తర్వాతనే రోడ్డు నిర్మాణం పనులు చేపడతామని నిర్మల్ జిల్లా ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా డీఈఈ నూకపల్లి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ ఉమాకాంత్ రావు, స్థానిక సర్పంచ్‌లు రామడ పోశెట్టి, నీరడి దేవిదాస్, లిఫ్ట్ చైర్మన్ డీ.రాజు, వీఆర్వోలు ఉన్నారు.



వంతెన రోడ్డు నిర్మాణానికి భూములను పరిశీలిస్తున్న ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస్‌రావు

'డిచ్‌పల్లిలోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించాలి'



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నేత సాయినాథ్

డిచ్‌పల్లి, జనవరి 5: రూరల్ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉన్న డిచ్‌పల్లి మండల కేంద్రంలోనే రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని నిర్మిం చాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. నిజామాబాద్‌లో క్యాంప్ కార్యాలయాన్ని నిర్మిస్తే ఆందోళనలు చేస్తామని హెచ్చరించింది. శుక్రవారం పీడీఎస్‌యూ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ డిచ్‌పల్లిలో విలేకరులతో మాట్లాడారు. క్యాంప్ కార్యాలయం అందుబాటులో ఉంటే సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు వరుణ్. ప్రసాద్, వినయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఫీజులు తగ్గించాలి'

జక్రాన్‌పల్లి, జనవరి 5: ప్రైవేటు విద్యా సంస్థలు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల భారాన్ని తగ్గించాలని పీడీఎస్ యూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం మండల పీడీఎస్‌యూ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అనీల్ మాట్లాడుతూ ఫీజులు తగ్గించే వరకూ ఆందోళనలకు కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి ఎ.రాజు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో ప్రయోగాత్మకంగా సోలార్ వాటర్ ప్లాంట్లు



సోలార్ ప్లాంట్‌ని పరిశీలిస్తున్న ఎంపీపీ

ధర్పల్లి, జనవరి 5: నీటి అవసరాల కోసం గిరిజన తండాల్లో ప్రయో గాత్మకంగా సోలార్ ప్లాంట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కొక్క ప్లాంట్ కోసం రూ.4 లక్షలు వెచ్చించి.. పాత ధర్పల్లి మండలంలోని గౌరారం గ్రామ పంచాయతి పరిధిలో గల బొడ్డిమామిడి తండా, డొంకల్ గ్రామంలోని దేవుని తండాలో సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కో ప్లాంట్ కోసం రూ.4 లక్షలు వెచ్చించారు. ఈ ప్లాంట్‌లను శుక్రవారం ఎంపీపీ ఇమ్మడి గోపి పరిశీలించారు. ఈప్లాంట్ వల్ల నీరు నిరంతరం తండావాసులకు అందుతుందన్నారు. ఇదే విధంగా ఇతర తండాలు, గ్రామాల్లో కూడా ప్లాంట్లను ఏర్పాటు చేస్తే తండావాసుల నీటి కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ ఇమ్మడి లక్ష్మీ, వార్డు సభ్యులు, తండా పెద్దలు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ హత్య కేసు నిందితులను శిక్షించాలి

▸▸ మండల కేంద్రాల్లో వీఆర్‌ఏల నిరసనలు

డిచ్‌పల్లి, జనవరి 5: పిట్లం మండలం కారేగావ్‌లో గురువారం వీఆర్‌ఏ సాయిలును ట్రాక్టర్‌తో ఢీకట్టి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిచ్‌పల్లి మండల వీఆర్‌ఏల సంఘం డిమాండ్ చేసింది. శుక్ర వారం సంఘం అధ్యక్షుడు ఆరెపల్లి రవి మాట్లాడుతూ సాయిలును పొట్టన పెట్టుకున్న ఇసుక మాఫియా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆస్తులను కంటికి రెప్పలా కాపాడుతున్న వీఆర్ఏలపై ఇసుక మాఫియా దాడులను నిరోధించాలన్నారు. అనంతరం తహశీల్దార్ శేఖర్‌ను కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి మండల వీఆర్‌ఏల సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





డిచ్‌పల్లిలో తహసీల్దార్ శేఖర్, జక్రాన్‌పల్లి తహసీల్దార్ సతీష్‌రెడ్డికి వినతి పత్రాలు ఇస్తున్న దృశ్యం

జక్రాన్‌పల్లి, జనవరి 5: వీఆర్‌ఏగా పనిచేస్తున్న సాయిలును ట్రాక్టర్‌తో ఢికొట్టి హత్యచేసిన వారిని పట్టుకుని చర్యలు తీసుకోవాలని మండల వీఆర్‌ఏలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జక్రాన్‌పల్లిలో తహశీల్దార్ సతీష్‌రెడ్డికి వీఆర్‌ఏలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌ఏల సంఘం నాయకులు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు గంగాధర్, పోశన్న, తిరుపతి, కాందార్‌లు పాలొన్నారు.

సంక్షిప్త వార్తలు

భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్య



దోమకొండ, జనవరి 5: కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన చింతల రవి (32) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి భార్య లావణ్య కొంత కాలంగా కాపురా నికి రావడం లేదన్నారు. ఇటీవల కుల పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహిం చారు. గురువారం పంచాయితీ నిర్వ హించగా శుక్రవారం మాట్లాడుదామని ఇరువర్గాల పెద్దలు నిర్ణయించారు. దీంతో మన స్థాపం చెందిన రవి ఉరేసుకున్నాడు. భార్య లావణ్య, ప్రతిమ, పల్లవి కూతుర్లు ఉన్నారు. మృతుడి తల్లి లస్వవ్వ కుమారుడి అత్తగారు తరవువారు చంపారని ఆరోపించగా అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాని పోస్ట్ మార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భిక్కనూరు, జనవరి 5: కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై రాజుగౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన శెట్టూరి ఎల్లయ్య (48) పొలానికి సైకిల్‌పై వెళ్తున్నాడు. అదే గ్రామానికి చెందిన గుండ్రెడ్డి స్వామి తన ఆటోతో అతివేగంతో వచ్చి సైకిల్‌ను ఢీ కొట్టగా ఎల్లయ్యకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుని భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రూ.20లక్షల విలువగల చేపల పిల్లల స్వాధీనం

రెంజల్, జనవరి 5: రెంజల్ నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని తాడిబిలోలి పుష్కర ఘాట్ వద్ద శుక్రవారం సాయంత్రం రూ.20లక్షల ఖరీదు గల చేప పిల్లల్ని స్వాధీనం చేసుకున్నట్లు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రాజ నర్సయ్య తెలిపారు. గత కొన్ని రోజులుగా గోదావరి తీర ప్రాంతంలో కొందరు వ్యక్తులు వేరే జిల్లాల నుంచి వచ్చి రాత్రి వేళలో చేపలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 1.20కోటి చేప పిల్లల్ని మత్స్యశాఖ ద్వారా ప్రాజెక్టులో వదిలారు. వాటిని పట్టుకుని కొందరు వ్యాపారం చేస్తున్నారు. రెంజల్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనపై గంగపుత్రులు ఫిర్యాదు చేశారు.

11 మంది బైండోవర్

దోమకొండ, జనవరి 5: మండలంలోని అంచనూర్, అంబారిపేట, సంఘమేశ్వర్ గ్రామాలకు చెందిన 11 మందిని శుక్రవారం తహసీల్దార్ సాయిభుజంగరావు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డరన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలి

- గంజి వాగు నిర్మిస్తున్న బ్రిడ్జికి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని కాంట్రాక్టర్లు
- ఘటనా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి



సంఘటనా స్థలంలో ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి

రామారెడ్డి, జనవరి 5: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పోసానిపేట గ్రామ శివారులోని గంజి వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జిపై నుంచి గుంతలో పడి మల్లారి బల్వంత్ (28) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదాశివనగర్ మండలం అమర్లబండకు చెందిన మల్లారి బల్వంత్ గురువారం అర్ధరాత్రి అత్తగారి ఇంటికి రామారెడ్డికి వస్తున్నాడు. గంజి వాగు వద్ద కొత్తగా బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులను సదరు కాంట్రాక్టరు పెట్టలేదు. దీంతో బ్రిడ్జి నిర్మాణానికి తీసిన పెద్ద గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలంలో బంధువులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతుని కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు శవాన్ని తీసుకెళ్లబోమని ఆందోళన చేశారు. మృతుడి కుటుంబానికి రూ.30 లక్షల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. భార్య అనూష, ఒక కుమారుడు, నెలన్నర కుమార్తె ఉందని.. వారి పరిస్థితి ఏమీ కావాలని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సంఘటన స్థలానికి భార్యను ఓదార్చారు. అనంతరం కాంట్రాక్టర్లతో మాట్లాడి రూ.5లక్షల నష్టపరిహారం ఇప్పిస్తానని ప్రభుత్వం తరపున అందాల్సిన ఆపద్బాంధువు స్కీమ్, పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ లాంటి ఆర్థిక సహాయం అందజేస్తానని, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జీ నల్లమడుగు సురేందర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సంఘీభావం తెలిపారు. ఎన్‌హెచ్-44 నుంచి రామారెడ్డి వరకు డబుల్ రోడ్డు పనులు చేయిస్తున్న కాంట్రాక్టరు అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆయన మండిపడ్డారు. ఎలాంటి హెచ్చరిక బోర్డులు పెట్టకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై, కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాత్రి జరిగిన సంఘటనకు ఇప్పటివరకు ఆర్‌అండ్‌బీ అధికారులు రాకపోవడం దారుణమన్నారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తత ఏర్పడకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, దశరథ్‌రెడ్డి, బండి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌పై 'వేటు' పడింది

- వక్ఫ్‌బోర్డు స్థలం రిజిస్ట్రేషన్ వ్యవహారంలో కదులుతున్న డొంక
- బోధన్ సబ్ రిజిస్ట్రార్‌పై సస్పెన్షన్ వేటు



వక్ఫ్‌బోర్డు స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

బోధన్, జనవరి 5: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని వక్ఫ్‌బోర్డు స్థలం నాలుగెకరాల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం చినికిచినికి గాలి వానలా మారింది. లోలోపల కాసుల బేరంతో చేతులు మారిన వక్ఫ్‌బోర్డు స్థలం వ్యవహారం బహిర్గతం కావడంతో చర్యలకు రంగం సిద్ధమయ్యింది. ఈ వ్యవహారంలో తొలివేటు సబ్‌రిజిస్ట్రార్ రవికిరణ్‌పై పడింది. సమగ్ర విచారణకు జిల్లా అధికారులు ఆదేశించడంతో సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంత్ రంగంలోకి దిగారు. పట్టణ శివారులోని ఓ రైస్‌మిల్ సమీపంలో బైపాస్ మార్గంలో ఈ నాలుగెకరాల స్థలం సర్వే నంబరు 665లో ఉంది. దాదాపు స్థలం విలువ ఎకరానికి కోటి రూపాయల వరకు ఉండడంతో, వక్ఫ్‌బోర్డు స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్‌కు పాల్పడ్డారు. వక్ఫ్ బోర్డు స్థలాన్ని ప్రయివేటు వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేయడం అందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికారులు సహక రించడం వివాదస్పదమైంది. ఈ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ రవికిరణ్, ప్రయివేటు వ్యక్తులు షకీల్ పటేల్, సఫియా బేగం, రియాజుద్దీన్ అనే వ్యక్తులపై రిజిస్ట్రేషన్ కావడంతో వీరందరి పాత్రపై విచారణ మొదలైంది. ఇప్పటికే వీరందరిపై పోలీసు లు క్రిమినల్ కేసులు నమోదుచేశారు. ఈ వ్యవహారంలో తెర వెనుక పెద్దల హస్తం ఉండడంతో అధికారులు విచారణ పర్వాన్ని వేగవంతం చేశారు. నేరుగా భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను, వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూమి పత్రాలను పరిశీలించారు. మైనార్టీ పెద్దలను పిలిచి ఈ వ్యవహారంపై వివరాలు సేకరించారు. స్థల అక్రమ రిజిస్ట్రేషన్‌లో కీలక పాత్ర పోషించిన సబ్ రిజిస్ట్రార్ రవికిరణ్ పై సస్పెన్షన్ వేటు వేశారు. పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో సబ్ రిజిస్ట్రార్‌పై వేటు తప్పలేదు.

- **వక్ఫ్‌బోర్డు స్థలాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్**

సర్వే నంబరు 665లోని నాలుగెకరాల వక్ఫ్‌బోర్డు స్థలాన్ని శుక్రవారం సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంత్ పరిశీలించారు. పోలీసులతో కలిసి స్థలం వివరాలను తెలుసుకున్నారు. ఎంత మేరకు కబ్జాకు గురైంది, ఎవరూ భూమిని సంరక్షిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్సై ప్రభాకర్, మైనార్టీ పెద్దలు బాబర్ తదిత రులు ఉన్నారు.

కాంగ్రెస్ గద్దె నిర్మాణంపై వివాదం



కమిషనర్‌తో మాట్లాడుతున్న మాజీ విప్ ఈరవత్రి అనిల్

ఆర్మూర్ అర్బన్, జనవరి 5: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోగల ఫౌంటేన్ వద్ద కాంగ్రెస్ గద్దె నిర్మాణం చేపట్టడంపై వివాదం చోటు చేసుకుంది. మున్సిపల్ కమిషనర్ శైలజ గద్దె నిర్మాణ పనులను నిలిపివేయాలని సూచించడంతో వివాదం ఏర్పడింది. గతంలో ఉన్న గద్దెను ఫౌంటేన్ నిర్మించే సమయంలో కూల్చివేశారని, మళ్లీ నిర్మించేందుకు అప్పట్లో ఒప్పుకున్నారని, ఇప్పుడు ఎందుకు నిర్మించవద్దంటున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీసీ భోజన్న కమిషనర్‌ను ప్రశ్నించారు. ఇందుకు మున్సిపల్ పాలక వర్గ తీర్మానం ఉన్నందున గద్దె నిర్మించేది లేదని కమిషనర్ తెలిపారు. దీంతో సదరు నేతలు గద్దె నిర్మాణం చేపడతామని, టీఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని వాగ్వాదానికి దిగారు. దీంతో ఎస్‌హెచ్‌వో సీతారాం జోక్యం చేసుకొని గద్దె నిర్మాణం చేపడతామని చెప్పడం సరికాదన్నారు. అనంతరం ఎస్‌హెచ్‌వో, కమిషనర్, డీఎస్పీతో చర్చించేందుకు వెళ్లారు. ఈలోపు కాంగ్రెస్ నాయకులు గద్దె నిర్మాణం పూర్తి చేశారు. సంఘటన స్థలానికి మాజీ విప్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ చేరుకొని గద్దె నిర్మించిన స్థలాన్ని పరిశీలించారు. డీఎస్పీ శివకుమార్‌తో గద్దె విషయమై ఫోన్‌లో మాట్లాడారు. మళ్లీ అక్కడికి చేరుకున్న ఎస్‌హెచ్‌వో సీతారాం, కమిషనర్ శైలజ మాజీ విప్‌తో మాట్లాడారు. వేరే స్థలాన్ని చూపడంతో ఆస్థలం అనువుగా లేదని వద్దన్నారు. శనివారం ఆలూర్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉన్నందున పీసీసీ అధ్యక్షుడు వస్తున్నారని, కార్యక్రమం ముగిసిన తర్వాత స్థలాన్ని ఎంపిక చేసి గద్దె నిర్మించుకుంటామని కాంగ్రెస్ నాయకులు తెలపడంతో వివాదం సద్దుమణిగింది.

సంక్షిప్త వార్తలు

వీఆర్ఏ సాయిలు మృతిపై కలెక్టర్, ఎస్పీ విచారణ



వీఆర్ఏ సాయిలు మృతిచెందిన సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

బాన్సువాడ, జనవరి 5: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం గ్రామ శివారులో బుధవారం రాత్రి ట్రాక్టర్ ఢీ కొని వీఆర్ఏ సాయిలు మృతి చెందిన సంఘటనపై శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి కారేగాం గ్రామాన్ని సందర్శించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సాయిలు మృతికి సంబంధించిన వివరాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ పూర్తి వివరాలను సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. వారి వెంట ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నర్సింహారావు, రూరల్ సీఐ శ్రీనివాస్ రావు, ఎస్సై అంతిరెడ్డి తదితరులున్నారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్



ఈర్నాల బాలు, నిందితుడు

నందిపేట, జనవరి 5: నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలోని బాద్గుణ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో నిందితుడు ఆటో డ్రైవర్ ఈర్నాల బాలు అనే వ్యక్తిని శుక్రవారం ఆర్మూర్ రూరల్ సీఐ నర్సింహస్వామి నందిపేట బస్టాండ్‌లో అరెస్ట్ చేశారని ఎస్సై వారణాసి సంతోష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బాద్గుణ గ్రామానికి చెందిన బాలికకు మాయ మాటలు చెప్పి ఈ నెల 2న నవీపేట మండల కేంద్రంలోని తెలిసి వారి ఇంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడు ఈర్నాల బాలుపై ఐపీసీ సెక్షన్ ప్రకారం యు/ఎస్363, 366, 417, 420, 376(1) కింద కేసులు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు సీఐ నర్సింహస్వామి, ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. 2016లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదం కేసులో బాలు నేరస్తుడిగా ఉన్నాడు.

మందుబాబులకు జైలు శిక్ష

బాల్కొండ, జనవరి 5: మండలంలోని నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది మందుబాబులకు ఏడు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని బాల్కొండ ఎస్సై స్వామి గౌడ్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో భాగంగా పట్టు బడిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. హెల్మెట్ ధరించాలన్నారు.

- **ఐదుగురు పేకాటరాయుళ్లకు జైలు**

బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామానికి చెందిన 5గురు పేకాటరాయుళ్లకు పది రోజుల జైలు శిక్ష పడినట్లు ఆర్మూర్ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని ఎస్సై తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

- బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇటుక ట్రాక్టర్ ఢీ కొనడంతోనే సాయిలు మృతి

విలేకరుల సమావేశంలో కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి

కామారెడ్డి, జనవరి 5, ఆంధ్రజ్యోతి: జిల్లాలోని పిట్లం మండలం కారేగావ్ శివారుల్లో బోయిని సాయిలును ఇటుక ట్రాక్టర్ ఢీ కొనడంతోనే మృతి చెందాడని ఇసుక ట్రాక్టర్ ఢీ కొనలేదని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. కాకివాగులో ఇసుక క్వారీలు ఉన్న ప్రాంతం కాదని ఇక్కడ నుంచి ఇసుక తీసుకెళ్లే ప్రసక్తే లేదని అన్నారు. బోయిని సాయిలు అసలు వీఆర్‌ఏనే కాదని ఆయన చిన్ననాన్న నారాయణ మార్తాండ గ్రామం వీఆర్‌ఏగా పని చేస్తున్నాడని ఇటుక ట్రాక్టర్ ఢీ కొనడంతోనే సాయిలు మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో పిట్లం మండలం కారేగావ్ సాయిలు మృతి సంఘటనపై కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డిలు శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిట్లం మండలం కారేగావ్ శివారుల్లో జరిగిన సంఘటనపై విచారణ చేపట్టడం జరిగిందన్నారు. స్థానికంగా తాము వెళ్లి గ్రామ ప్రజల నుంచి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. బోయిని సాయిలు మార్తాండ గ్రామానికి చెందిన వాడని ఈయన వీఆర్‌ఏ కాదు. సాయిలు బుధవారం రాత్రి కారేగావ్ శివారుల్లో పంట పొలాల పక్కన ఉన్న దారిలో పడుకొని ఉన్నాడు. అదే దారి వెంట ఇటుక ట్రాక్టర్ వెళ్లడంతో సాయిలును ఢీ కొనడం వల్ల అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సంఘటన జరిగిన సమయంలో స్థానికంగా ఉన్న గైని సాయిలు అనే రైతు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రమాదం జరగక ముందు మరో ట్రాక్టర్ కాకివాగులోంచి నిర్మాణాలకు ఉపయోగపడని బటానీ సైజులో ఉండే ఇసుకనే తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారని ఆ ట్రాక్టర్ యజమాని గుట్టి హన్మండ్లు, డ్రైవర్ సలీమ్, కూలీలు గంగాధర్, శివకుమార్, విజయ, సాయిలు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఇసుక ఇళ్ల నిర్మాణాలకు ఉపయోగపడదని గ్రహించి వీరు ఇసుకను అక్కడే వదిలేసి వెళ్లినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కానీ ఇసుక ట్రాక్టర్ ప్రమాదం వల్ల బోయిని సాయిలు చనిపోలేదని ఇటుక ట్రాక్టర్ ఢీ కొనడంతోనే మృతి చెందాడన్నారు. ఎర్ర అంబయ్య అనే డ్రైవర్ ఇటుకలను అన్‌లోడ్ చేసి తిరిగి వెళ్తుండగా చీకటిలో రోడ్డుపై బోయిని సాయిలు పడుకొని ఉండడంతో ట్రాక్టర్‌కు లైట్లు లేని కారణంగా అతని మీద నుంచి ఎక్కించడంతో మృతి చెందాడన్నారు. గురువారం ఉదయం ఇటుక ట్రాక్టర్ డ్రైవర్ ఎర్ర అంబయ్య, యజమాని ఎర్ర దుర్గయ్యలు పిట్లం పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపోయి జరిగిన ప్రమాదంపై వివరించారని తెలిపారు. కాకివాగులో ఇసుకే లేదని కలెక్టర్ తెలిపారు. మృతుడి భార్య కూడా ఇసుక ట్రాక్టర్ ఢీ కొన్నట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఎక్కడ కూడా పేర్కొనలేదన్నారు. అక్కడ ఇళ్ల నిర్మాణానికి ఉపయోగపడని బఠానీ సైజులో ఉండే ఇసుక అక్కడక్కడ ఉందన్నారు. ఇక్కడ కాకివాగు నుంచి ప్రస్తుతం కానీ గతంలో కానీ ఇసుకను తరలించిన సంఘటనలు లేవన్నారు. అసలు కాకివాగు ఇసుక రవాణ చేసే ప్రాంతమే కాదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం హస్గుల్, బీర్కూర్‌లో మాత్రమే క్వారీలు నడుస్తున్నాయని అవి కూడా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ప్రభుత్వ పనులకే ఇసుకను తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. అక్రమంగా ఎక్కడ కూడా ఇసుక తవ్వకాలు జరగడం లేదన్నారు. జిల్లాలో 7 పట్టా ఇసుక క్వారీలకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినప్పటికీ భూగర్భ జలాలు తగ్గుతాయని కారణంగా వాటి అనుమతులకు ఒప్పుకోవడం లేదన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక తరలింపును నిరోధించేందుకు పోలీసు, రెవెన్యూ శాఖలతో కూడిన టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 32 అక్రమ ఇసుక తరలింపు కేసులు నమోదు చేయడంతో పాటు 44 ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. రూ. 3,84,000వరకు జరిమానా విధించడం జరిగిందన్నారు.

మద్యం మత్తులో రోడ్డుపై పడుకొని ఉండడంతో ట్రాక్టర్ ఢీ కొట్టింది..

- కామారెడ్డి ఎస్పీ శ్వేతారెడ్డి

బోయిని సాయిలు అనే వ్యక్తి కారేగావ్ శివారులో పంట పొలాల పక్కన ఉన్న రహదారిలో మద్యం మత్తులో పడుకొని ఉండడంతో అటువైపుగా వెళ్తున్న ఇటుక ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందినట్లు పోస్టుమార్టం రిపోర్టులో తేలింది. 'సాయిలును ఇసుక ట్రాక్టర్ ఢీ కొనలేదు. బోయిని సాయిలు బుధవారం అతని భార్యతో గొడవ పడి రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎవరితోనైనా మద్యం తాగిన తర్వాత కారేగావ్ శివారు పంట పొలాల వైపు వెళ్లి ఉండవచ్చు. మద్యం మత్తులో రోడ్డుపైనే పడుకొని ఉన్నట్లు తమ విచారణలో తేలింది. ఇటుక ట్రాక్టర్ అన్‌లోడ్ చేసి అటువైపు వెళ్తుండగా సాయిలును ఢీ కొని మృతి చెందాడని ప్రత్యక్షసాక్షి గైని సాయిలు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఇటుక ట్రాక్టర్ డ్రైవర్ ఎర్ర అంబయ్యపై 304 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. ప్రమాదం జరగక ముందు ఇదే మార్గంలో వెళ్లిన మరో ట్రాక్టర్ డ్రైవర్‌ను, అందులో ఉన్న సిబ్బందిని సైతం విచారించాం. వారు కూడా ఇటుక ట్రాక్టర్ ఢీకొనడంతోనే సాయిలు మృతి చెందినట్లు పోలీసులకు వివరించారు' అని ఎస్పీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జేసీ సత్తయ్య, బాన్సువాడ ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, డీఎస్పీ నర్సింహారావు, కామారెడ్డి ఆర్డీవో శ్రీను, మైనింగ్ ఏడీ రవి తదితరులు పాల్గొన్నారు.

యంత్రాంగం.. స్వరం మార్చింది!

- సాయిలు కాందార్ కాడట!
- ఇన్నాళ్లు డ్యూటీ చేసిందెవరు మరీ ?
- చేతులు దులుపుకునే యత్నంలో కామారెడ్డి యంత్రాంగం
- వంతుల వారీగానే కాందార్ల విధులు
- ఒక్క పిట్లం మండలంలోనే 70మంది కాందార్ల విధులు ఇంతే..
- చిన్నాన్న నారాయణ వంతుగా సాయిలు కాందార్‌గా డ్యూటీ
- ధ్రువీకరించిన తహసీల్దార్, సర్పంచ్

బాన్సువాడ, జనవరి 5: హవ్వా! అధికారుల తీరు చూస్తుంటే నలుగురు నవ్వి పోదురు గాక.. అన్నట్లే అనిపిస్తోంది. అభం శుభం తెలియని కాందార్ మృతిపై అధికారులంతా మూకుమ్మడిగా స్వరం మార్చడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం గ్రామానికి చెందిన బోయిని సాయిలు అసలు కాందారే కాడని జిల్లా ఉన్నతాధికారులే విలేకరుల సమావేశంలో తేల్చి చెప్పడంతో అందరూ ముక్కున వేలేసుకున్నంత పనయింది. ఒకవేళ బోయిని సాయిలు కాందార్ కానట్లయితే.. ఇన్నిరోజుల తరబడి విధులు నిర్వహించినప్పుడు ఈ విషయం అధికారులకు కనిపించలేదా!? అని గ్రామస్థులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. కేవలం సంఘటన జరిగినప్పుడు ఈ వ్యక్తి మాకు సంబంధించిన వారు కాదని చేతులు దులుపేసుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల మాట తీరు చూస్తుంటే మానవత్వం మంట గలిసి పోయి సభ్య సమాజం తలదించుకునేలా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి కాందార్లు వంతుల వారీగానే విధులను ఏళ్ల తరబడి నిర్వహిస్తున్నారు. ఈ విషయం మన అధికారులకు బోధ పడినట్లు లేదేమోమరీ కాబోలు. అందుకే ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన బోయిని సాయిలు అసలు కాందార్ కాడనే తేల్చి చెబుతున్నారు. వాస్తవానికి వంతుల వారీ కాందార్ల విధుల్లో భాగంగా సాయిలు తన చిన్నాన్న అయిన నారాయణ తదనంతరం సాయిలు నాన్న శివయ్య వంతు వచ్చింది. సాయిలు వంతుల వారీగా కాందార్‌గా మార్ధండలో విధులు నిర్వహించినట్లు క్షేత్రస్థాయి అధికారులే తేల్చి చెబుతున్నారు. ఒక్క పిట్లం మండలంలోనే ఇలా మొత్తం 70 మంది కాందార్లు వంతుల వారీగానే విధులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు సైతం ధ్రువీకరించారు. సాయిలు కూడా గత కొంతకాలంగా పిట్లం మండలంలో వంతుల వారీగానే విధులు నిర్వహిస్తున్నట్లు స్వయానా తహసీల్దార్, గ్రామ సర్పంచ్, వీఆర్వోలు 'ఆంధ్రజ్యోతి'తో వెల్లడించారు. అయితే కలెక్టర్, ఎస్పీలు మాత్రం ఇందుకు భిన్నంగా విలేకరుల సమావేశంలో బోయిని సాయిలు కాందార్‌గా మార్ధండ గ్రామంలో పని చేయడం లేదని పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' తహసీల్దార్ కోదండ రాంరెడ్డిని వివరణ కోరగా.. సాయిలు తన చిన్నాన్న నారాయణ వంతుకు విధులు నిర్వహిస్తున్న మాట వాస్తవమేనని ఒప్పుకోవడం గమనార్హం. మరి ఉన్నతాధికారులు ఈ విషయంపై ఏం సమాధానం చెబుతారో వేచి చూడాల్సిందే..!!

నా చిన్నప్పటి నుంచి వంతుల వారీగానే పని చేస్తున్నారు

● రామకృష్ణ, సర్పంచ్ (మార్ధండ)

నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. కాందార్లు వంతుల వారీగానే విధులు నిర్వహిస్తున్నారు. ఏళ్ల తరబడి వంశ పారంపర్యంగా కాందార్ల వ్యవస్థ కొనసాగుతోంది. సాయిలు కాందార్‌గా విధులు నిర్వహించిన మాట వాస్తవమే.

కాందార్ వ్యవస్థ వంతుల వారీగానే కొనసాగుతోంది

● కోదండ రాంరెడ్డి, తహసీల్దార్, పిట్లం

కాందార్ వ్యవస్థ పిట్లం మండలంలో వంతుల వారీగానే కొనసాగుతోంది. ఈ మండలంలో 70మంది కాందార్లు వంశ పారంపర్యంగా విధులు నిర్వహిస్తున్నారు. బోయిని సాయిలు కూడా ఆయన చిన్నాన్న వంతుకు కాందార్ విధులు నిర్వహించాడు.

మార్ధండలో సాయిలు కాందార్ విధులు నిర్వహించాడు

● తుల శ్రీనివాస్, వీఆర్వో (మార్ధండ)

బోయిని సాయిలు మార్ధండలో కాందార్‌గా విధులు నిర్వహించేవాడు. ఆ రోజు కూడా తహసీల్దార్ కార్యాలయంలో నైట్ డ్యూటీ ఉండింది. గత కొన్ని సంవత్సరాలుగా పిట్లం మండలంలో వంతుల వారీగానే కాందార్ వ్యవస్థ కొనసాగుతోంది.

ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ

2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్

3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి

4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ

5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ

6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం

7. 'లాటిట్యూడ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్

8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు

9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం

10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్

11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్‌లోని గ్రీన్‌విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు

12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు

13. యాంటి మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం

14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని

15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు

16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక

17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు

18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు


20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి

21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి

22. మధ్యధరా సముద్ర దీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు

23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా

24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్

26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ

27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ

28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది

29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి

30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు

31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఎంజెల్
సి) టుగెలా డి) జోగ్

32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురుణ్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు

33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి

34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా

35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు

36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18

37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ

38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో

40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో

42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో

43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం

44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు

45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) దోమన్

46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు

47. ఆల్ప్స్ పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ప్యూనా

48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరొ బి) ప్యూనా సి) చినూక్ డి) లూ

49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్

50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు

51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోన్' అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం

52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) బాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ

54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) భారమితి

55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు

56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం

57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ

58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002

59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4

60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్‌ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY						
		11. D	17. B	23. B	29. A	35. B
1. D	6. B	12. B	18. B	24. C	30. A	36. B
2. B	7. D	13. C	19. B	25. C	31. B	37. C
3. B	8. B	14. B	20. B	26. A	32. B	38. C
4. C	9. C	15. D	21. A	27. A	33. A	39. A
5. A	10. A	16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు



ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

బాల్కొండ

పసుపు పంటను పరిశీలించిన కమ్మర్‌పల్లి, ముప్కాల్ రైతులు



పసుపు పంటను పరిశీలిస్తున్న రైతులు

మెండోర, జనవరి 5: మెండోరలో రైతులు పండించిన పసుపు పంటను కమ్మర్‌పల్లి, ముప్కాల్ మండలాల రైతులు శుక్రవారం పరిశీలించారు. ఏసీసీ 79 రకం విత్తన పసుపును తన పంట భూమిలోని 14 గుంటల్లో నాటగా, మూడు ట్రాక్టర్ల కంటే ఎక్కువ పసుపు వచ్చిందని రైతు ముస్కు రాజేశ్వర్ తెలిపాడు. వివరాలను కమ్మర్‌పల్లి, ముప్కాల్ మండలాల రైతులు అడిగి తెలుసుకున్నారు. కమ్మర్‌పల్లి రైతులు బద్దం రవి, నలిమోలా రమేష్, బద్దం శ్రావణ్, ముప్కాల్ రైతులు బద్దం సాగర్‌రెడ్డి, జైడి నర్సారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

బాల్కొండ, జనవరి 5: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో సంతోష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని, అందుకు గ్రామస్థుల సహకారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌత్ ఇండియన్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు పల్లికొండ విద్యార్థులు

భీమ్‌గల్ రూరల్, జనవరి 5: మండలంలోని పల్లికొండ పాఠశాలకు చెందిన ఐదో తరగతి విద్యార్థినులు భార్గవి, సౌమిక సౌత్ ఇండియన్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన సందర్భంగా శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం, హెచ్‌ఎం హరినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ, ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో వీరు మంచి ప్రతిభ కనబరిచారన్నారు. గైడ్ టీచర్ గంగామోహన్, సర్పంచ్ ఏశాల సౌమ్యకృష్ణ, ఎంపీటీసీ దేవన్‌పల్లి సుమన్, వీడీసీ అధ్యక్షుడు లోకాయి నవీన్, ఎస్‌ఎంసీ చైర్మన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

'భక్తి ద్వారానే సమాజంలో చెడు తొలగిపోతుంది'

వేల్పూర్, జనవరి 5: భక్తి ద్వారానే సమాజంలోని చెడు తొలగిపోతుందని సత్సంగ్ నిరంకారి మిషన్, హైదరాబాద్ జోనల్ ఇన్‌చార్జి మోహిన ఆహుజ అన్నారు. పడిగెలలో నిరంకరి బాబా భక్తుల ఆధ్వర్యంలో శుక్రవారం సత్సంగ్ మిషన్ నాలుగో వార్షికోత్సం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రజలు భక్తిభావాన్ని అలవర్చుకుని, సమాజంలోని చెడును తొలగించి పరోపకారులుగా, ప్రేమికులుగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్సంగ్ నిరంకారి మిషన్ సభ్యులు గోరాలాల్, రాకేష్‌పాల్, ప్రభాకర్‌రెడ్డి, పడిగెల గ్రామ నిరంకారి బాబా భక్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

భీమ్‌గల్ రూరల్, జనవరి 5: మండలంలోని మెండోర గ్రామ వడ్డెర కాలనీకి చెందిన అల్లపు గంగారాం కుటుంబానికి శుక్రవారం ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల అల్లపు గంగారాం బహ్రెయిన్‌లో గుండెపోటుతో మరణించాడు. గంగారాంకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. సునీల్‌రెడ్డితోపాటు తుక్కజీ నాయక్, గట్టు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లతో పొంచిఉన్న ప్రమాదం

» ప్రాణాలు కోల్పోతున్న మూగజీవాలు » పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు



లక్కోరలో స్కూల్ ప్రహరీని ఆనుకునివున్న ట్రాన్స్‌ఫార్మర్



మోతె, వేల్పూర్ ప్రధాన రోడ్డును ఆనుకునివున్న ట్రాన్స్‌ఫార్మర్

వేల్పూర్, జనవరి 5: మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా, అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లోనే కాకుండా వ్యవసాయ పంట పొలాల్లో పంపుసెట్ల విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటుచేసిన పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదాలకు నిలయాలుగా ఉన్నాయి. భూమికి అతి తక్కువ ఎత్తులో చిన్నపిల్లలు, పశువులకు సైతం తాకే విధంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె తప్పకుండా ఏర్పాటుచేయాలన్న నిబంధన ఉన్నప్పటికీ చాలా ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయడం లేదంటున్నారు. ఈ విషయం తెలిసినా ట్రాన్స్‌కో అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలున్నాయి. ఇప్పటివరకు చాలా గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల కారణంగా మూగజీవాలు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడిన సంఘటనలు చాలా ఉన్నాయి. అలాగే వర్షాకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అప్పుడప్పుడు మంటలు వస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి, గ్రామాలు, వ్యవసాయ తోటల్లోని ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటుచేయడంతోపాటు, పిల్లలు, మూగజీవాలకు తాకకుండా ఎత్తులో ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటుచేయాలి



గ్రామాలు, వ్యవసాయ తోటల్లో ప్రస్తుతం ఉన్న చాలా ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అన్ని విధాల రక్షణ ఉండేలా, ప్రమాదాలకు తావులేకుండా ట్రాన్స్‌కో అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపాలి.

- బట్టు శారద, విద్యాకమిటీ చైర్మన్, లక్కోర

ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తులో ఏర్పాటుచేయాలి

గ్రామాలు, వ్యవసాయ తోటల్లో పిల్లలు, మూగజీవాలకు తాకనంత ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేస్తూ, ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందు జాగ్రత్త తీసుకోవాలి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కొంతదూరం వరకు కంచెను ఏర్పాటుచేయాలి. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా సరైన రక్షణ చర్యలు తీసుకోవాలి

- చేపూర్ మనోహర్, మోతె

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

కమ్మర్‌పల్లి, జనవరి 5: మండలంలోని కోనాసముందర్ గ్రామానికి చెందిన పెనుంగొండ లతకు గుండె సంబంధిత చికిత్స జరుగగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన 75 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం ఎంపీపీ మాలావత్ కౌసల్య బాధితురాలికి అందజేశారు. సామ బాపురెడ్డి, కలేరి శేఖర్, పేరం లింబాద్రి, మాలావత్ ప్రకాష్‌నాయక్, బండి నారాయణ, అమర్, ఇంద్రాల రాజు, బాలేరావు రమేష్ పాల్గొన్నారు. హసాకొత్తూర్ గ్రామానికి చెందిన నోముల అశ్విన్‌కు మంజూరైన 75 వేల రూపాయల చెక్కును సర్పంచ్ బక్కూరి గోపి అందజేశారు. ఉప సర్పంచ్ మూగల రాము, ఎంపీటీసీ తెడ్డు రాజన్న, టీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నోమల నరేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి బద్దం రాకేష్, గడ్డం విజయ భాస్కర్, ఏలేటి లింగారెడ్డి, కిరిటి, కిరణ్ పాల్గొన్నారు. చౌట్‌పల్లి గ్రామానికి చెందిన సాజియా ఫిర్దోస్‌కు మంజూరైన లక్ష రూపాయల చెక్కును సర్పంచ్ అల్లకొండ రాజన్న అందజేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్‌ఐసీ నర్సయ్య, అబేద్‌అలీ, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కారేగాం ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి'

కమ్మర్‌పల్లి, జనవరి 5: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలని మండల వీఆర్‌ఏలు శుక్రవారం తహసీల్దార్ అర్చనకు వినతిపత్రం అందజేశారు. కారేగాం ఘటన పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకున్నందుకు విధి నిర్వహణలో ఉన్న వీఆర్‌ఏ సాయిలును ఇసుక మాఫియా ట్రాక్టర్‌తో తొక్కించి, హతమార్చడం ఆటవిక చర్యగా అభివర్ణించారు. సాయిలును హత్యచేసిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఆయుత ధర్మదీక్ష పోస్టర్ల ఆవిష్కరణ

ఏర్గట్ల, జనవరి 5: గజ్వేల్‌లో ఈ నెల ఏడో తేదీన నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్షకు సబంధించిన పోస్టర్లను శుక్రవారం ఎంఈవో రాజేశ్వర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఉపాధ్యాయులు, సీపీఎస్ సంఘ బాధ్యుడు ఎస్.సతీష్, యూనియన్ల బాధ్యులు పాల్గొన్నారు.

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

వేల్పూర్, జనవరి 5: పసుపు పార్క్ ఏర్పాటుకు ఇరవై కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించినందుకుగానూ సీఎం కేసీఆర్, ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటాలకు శుక్రవారం స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్షీరాభిషేకం చేశారు. వేల్పూర్ క్రాస్ రోడ్డు సమీపంలో సుమారు 40 ఎకరాల స్థలంలో నిర్మించనున్న పసుపు పార్క్ కోసం ఎంపీ కవిత కేంద్రం నుంచి ఇరవై కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయించారని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి మహిపాల్ అన్నారు. నిధులు మంజూరుకావడంతో పసుపు పార్క్ ఏర్పాటు పనులు ముమ్మరంగా కొనసాగే అవకాశముందన్నారు. ఈ ప్రాంత పసుపు రైతులకు పార్క్ ఏర్పాటు కారణంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తూ, దేశంలోనే చరిత్ర సృష్టించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు, ఎంపీటీసీ యాసీస్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్, టీఆర్ఎస్ నాయకులు దయాకర్, సామ మహిపాల్, భోజన్నయాదవ్, భీమరాజేందర్, సత్యం, మాదస్తు శ్రీనివాస్, కామేష్‌గుప్త, మహేష్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వందశాతం ఉత్తీర్ణత సాధనకు కృషి



సత్యశీల, ప్రత్యేకాధికారిణి, కేజీబీవీ, వేల్పూర్

ఆంధ్రజ్యోతి: కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎంతమంది విద్యార్థినులు ఉన్నారు?

అధికారిణి: కస్తూర్బా గాంధీ పాఠశా లలో ఆరు నుంచి పది తరగతులు కలిసి మొత్తం 161మంది విద్యార్థినులున్నారు.

ఆంధ్రజ్యోతి: ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఎంతమంది విద్యార్థినులు ఉన్నారు?

అధికారిణి: ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 33 మంది విద్యార్థినులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: కేజీబీవీ ప్రారంభించినప్పటినుంచి గతేడాది వరకు పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం ఎలా ఉంది?

అధికారిణి: కేజీబీవీ 2011లో ప్రారంభమైంది. ప్రతి ఏడాది పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించగా, గతేడాది మాత్రం 97 శాతం ఉత్తీర్ణత లభించింది.

ఆంధ్రజ్యోతి: త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారిణి: విద్యార్థినులందరూ మంచి ర్యాంకులతో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతీరోజు ఉదయం, సాయంత్రం సబ్జెక్టులవారీగా ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. అలాగే చదువులో వెనుకబడివున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా?

అధికారిణి: జనవరి ఒకటో తేదీ నుంచి కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నాం. నెలలో రెండు వారాలు మటన్, మరో రెండు వారాల్లో చికెన్, మధ్యాహ్నం కోడిగుడ్డు, ఉదయం టిఫిన్, రవ్వ, సేమియాలు, ఇతర అల్పాహారాలు అందిస్తున్నాం.

- వేల్పూర్

లెన్స్ స్టోరీ

ముళ్లపొదలతో కనిపించని రహదారి



జాన్కంపేట్ నుంచి సాహెబ్‌పేట్ మీదుగా మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో పలుచోట్ల ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు కమ్ముకోవడంతో వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతున్నారు.

- వేల్పూర్

28న కాకతీయ యూనివర్సిటీ దూర విద్య ప్రవేశ పరీక్ష

భీమ్‌గల్, జనవరి 5: కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ దూరవిద్య ప్రవేశ పరీక్ష ఈ నెల 28వ తేదీన జరుగుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవి తెలిపారు. పది, ఇంటర్ ఫెయిలైనవారు అర్హులని , ఈ నెల 20 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారు నేరుగా డిగ్రీలో ప్రవేశం పొందవచ్చన్నారు. అలాగే కాకతీయ యూనివర్సిటీ పీజీ దూరవిద్య కేంద్రం భీమ్‌గల్ కళాశాలలో ఎంఏ ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిందీ, ఇంగ్లిష్, ఉర్దు, సోషియాలజీ, ఎంకాం, ఎమ్మెస్సీ (మ్యాస్) కోర్సులకు అడ్మిషన్లు పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9440397595, 8184833915 నెంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ చిరంజీవి వివరించారు.

సంక్షిప్తంగా..

చౌట్‌పల్లి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర తనిఖీ అధికారి



విద్యార్థులకు సూచనలిస్తున్న తనిఖీ అధికారి

కమ్మర్‌పల్లి, జనవరి 5: మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలను రాష్ట్ర తనిఖీ అధికారి అశోక్‌రెడ్డి శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో కనీస భాష, గణితంలో నైపుణ్యతలను ఆయన పరిశీలించారు. ఈ విషయంలో విద్యార్థుల స్పందన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. జీవో నెం.20 ప్రకారం విద్యార్థుల స్కూల్ బ్యాగుల బరువును ఆయన పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండడం, విద్యార్థుల యూనిఫాం, క్రమశిక్షణ, విద్యాప్రగతి, సీసీఈ, ఎల్‌పీ రికార్డు నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఎంఈవో ఆంధ్రయ్య, హెచ్‌ఎం కే. గంగాధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రెగ్యులరైజేషన్ పత్రాలను అందజేసిన పీఆర్టీయూ నాయకులు

ఏర్గట్ల, జనవరి 5: మండలంలోని 34 మంది ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో శుక్రవారం సంబంధిత అధికారి మహేందర్‌కు అందజేసినట్లు జిల్లా పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల అధ్యక్షుడు మగ్గిడి శంకర్, ఏర్గట్ల మండల అధ్యక్షుడు రాదారపు భాస్కర్, మోర్తాడ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బంధు చెక్కుల పంపిణీ

మోర్తాడ్, జనవరి 5: మండలంలోని తిమ్మార్, గాండ్లపేట్ గ్రామాలకు చెందిన ఇద్దరు మహిళలకు శుక్రవారం ఆపద్బంధు చెక్కులను తహసీల్దార్ సూర్యప్రకాష్ అందజేశారు. తిమ్మార్‌కు చెందిన మమత, గాండ్లపేట్‌కు చెందిన జ్యోతికి ఒక్కొక్కరికి యాభైవేల రూపాయల వంతున చెక్కులను అందజేశారు. సర్పంచ్‌లు ఉగ్గెర భూమేశ్వర్, రాజేశ్వర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాపాయి పవన్, డీటీ జనార్ధన్, సీనియర్ అసిస్టెంట్ షఫీర్, వీఆర్వో మాణిక్యం, ఏలియా పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శిగా దావూద్

భీమ్‌గల్, జనవరి 5: జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శిగా మండలంలోని గోన్‌గొప్పులకు చెందిన దావూద్‌ను నియమించారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నె సురేందర్ నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు సుమేర్, డీసీసీ అధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, మాజీ విప్ అనిల్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్‌కు దావూద్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని నియమిస్తాం

డీఎంహెచ్‌వో వెంకట్



గ్రామసభలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకట్

ఏర్గట్ల, జనవరి 5: స్థానిక పీహెచ్‌సీలో పూర్తిస్థాయి సిబ్బందిని ఏప్రిల్ నెలలోగా నియమిస్తామని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి వెంకట్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. కార్యదర్శి గంగాదాస్ గ్రామ పంచాయతీకి సంబంధించిన మూడు నెలల ఆదాయ, వ్యయాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వైష్ణవి గ్రామానికి చెందిన విద్య, వైద్య, అంగన్‌వాడీ, రెవెన్యూ, సంక్షేమ హాస్టల్, రేషన్ డీలర్లపై గ్రామసభలో సమీక్ష జరిపారు. మండల కేంద్రంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంత, కూరగాయల మార్కెట్ కొత్తగా ప్రారంభించామని, దీనిని ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి వెంకట్ మాట్లాడుతూ, మండల పరిధి, చుట్టుపక్క గ్రామాల మహిళలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను జరిపించుకుని, కేసీఆర్ కిట్, నగదును పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీహెచ్‌సీలో సిబ్బందిని నియమించాలని కోరగా, స్పందించిన ఆయన వచ్చే ఏప్రిల్ నెలలో ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించడంతోపాటు, పదిరోజులకు ఒకసారి వైద్యశిబిరం నిర్వహించేలా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని, అలాగే మోర్తాడ్‌లో పోస్టుమార్టం గది ఏర్పాటయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, సూపర్‌వైజర్ విజయ, ఎంపీటీసీలు జక్కని సంధ్యారాణి, సున్నపు అంజయ్య, వార్డు సభ్యులు సున్నపు గంగయ్య, పన్నాల నర్సారెడ్డి, కామని శివకుమార్, మాజీ ఎంపీటీసీ శివన్నోళ్ల శివకుమార్, వీడీసీ ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, వీఆర్వోలు శంకర్, శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'వీఆర్‌ఏను హత్యచేసిన వారిని శిక్షించాలి'



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

మోర్తాడ్, జనవరి 5: కామారెడ్డి జిల్లా, పిట్లం మండలం కారేగాంలో వీఆర్‌ఏ సాయిలును ట్రాక్టర్‌తో తొక్కి చంపిన ఇసుక మాఫియా హంతకులను కఠినంగా శిక్షించాలని ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో డివిజన్ అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి కే.రాజేశ్వర్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షుడు జీ.కిషన్, డివిజన్ నాయకులు పీ.అశోక్, నర్సయ్య పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు

భీమ్‌గల్, జనవరి 5: మండలంలోని మహిళలతో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని సెర్ప్ అధికారి కుంట శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని భవానీ గ్రామ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు ఉత్పత్తి సంఘాలు పదిహేనుమంది మహిళలతో ఏర్పాటు జరుగుతుందన్నారు. రైతులు ఒక ఎకరా నుంచి ఐదెకరాల్లోపు భూమి కలిగినవారు సంఘాలు ఏర్పాటుచేయాలని సూచించారు. రైతులకు మార్కెటింగ్ వసతి కల్పించడం, విత్తనాలు, ఎరువులు ఇప్పించడం, భూసార పరీక్షలు చేయించడం వంటి పనులు ఈ సంఘాలు చేస్తాయన్నారు. మహిళలు, మహిళా రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటుచేసుకునేందుకు ఐకేపీ సూచనలు, సలహాలు చేస్తుందని కుంట శ్రీనివాస్ తెలిపారు. ఈ సంఘాలకు సంబంధించి మండల కేంద్రంలో రెండు కోట్ల రూపాయల రుణాలిప్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వీవో అధ్యక్షురాలు లక్ష్మి, సీఏ కవిత, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మహిళా సంఘంలో మాట్లాడుతున్న సెర్ప్ అధికారి కుంట శ్రీనివాస్

'రైతు బాంధవుడు కేసీఆర్'



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మెండోర, జనవరి 5: వ్యవసాయ రంగానికి 24 గంటలు నిరంతర విద్యుత్ అందిస్తూ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడయ్యారని టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్ అన్నారు. స్థానిక టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలోనుందన్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ చివరి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సరఫరా లేక తీగలపై బట్టలారేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఎగతాళి చేశారని గుర్తుచేశారు. రాష్ట్రం అంధకారంలో ఉండిపోతుందన్నారు. కానీ ఇందుకు భిన్నంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషిచేసి, అనుకున్నది సాధించారన్నారు. వేల్పూర్ ఏఎంసీ డైరెక్టర్ చిన్న గంగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అరుణ, విజయ, హేమలత, దేవేందర్, బాబా, రైతు సమితి మండల కోఆర్డినేటర్ నర్సరెడ్డి, ఉపసర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, టీఆర్‌ఎస్ నాయకులు పల్లె రాములు, మచ్చర్ల రాజారెడ్డి, మిట్టపల్లి వెంకట్‌రెడ్డి, ఉమేష్, ముస్కు పెద్ద సాయరెడ్డి, బద్దం భూమన్న పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ రాజీలేని పోరాటం

మాజీ విప్ ఈరవత్రి అనిల్



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ విప్

బాల్కొండ, జనవరి 5: తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని మాజీ విప్ ఈరవత్రి అనిల్ అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, ఆర్మూర్ ప్రాంతంలో అధిక శాతం రైతులు పసుపు, ఎర్రజొన్నలు సాగుచేస్తున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఒక నిర్ధిష్ట, గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్పీకర్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంహెచ్‌పీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.4,500 చెల్లించి కొనుగోలు చేయడం ద్వారా రూ. 16 వేల ధర పలికిందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీ మేరకు రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఎంపీ కవిత ఉన్నప్పటికీ రైతాంగ సమస్యలపై కనీసం మాట్లాడలేని దుస్థితి నెలకొందన్నారు. పసుపు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని, అందుకు ఎంపీ కవిత ప్రత్యేక బోర్డు కాలేదని మాయ మాటలు చెప్పి రైతాంగాన్ని ముంచుతున్నారన్నారు. కేంద్రంతో కుమ్మక్కై రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై ఆర్మూర్ మండలం ఆలూర్‌లో నిర్వహిస్తున్న రైతు సదస్సుకు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రానున్నారని, నియోజవకర్గం నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని, సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ, ముప్కాల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాగంపేట్ ముత్తెన్న, కిసాన్‌ఖేత్ కార్యదర్శి చిన్నారెడ్డి, మండల అధ్యక్షుడు ఏలేటి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తదితరులున్నారు.

'రైతు సదస్సును విజయవంతం చేయాలి'

భీమ్‌గల్, జనవరి 5: ఆలూర్‌లో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగనున్న రైతు సదస్సును విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నె సురేందర్ కోరారు. రాష్ట్రంలో రైతులకు భరోసా లేని పరిస్థితులు ఎదరవుతున్న దృష్ట్యా వారి సమస్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, ఈ సదస్సు రైతు సమస్యల పరిష్కారానికి వేదిక కానుందన్నారు. రైతు సమస్యల కోసం పోరాటంలో భాగంగానే జరుగనున్న సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్, మల్లిక గంగాధర్, కర్నె గంగయ్య, రహ్మాన్, దావూద్, సీహెచ్ గణేష్ తదితరులున్నారు.

ఆరుగాలం శ్రమ.. గిట్టుబాటు భ్రమ!



విక్రయానికి మార్కెట్‌కు తీసుకొచ్చిన పసుపు

ఆర్మూర్, జనవరి 5: మద్దతు ధరలేని పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనందున రైతులు తక్కువ ధరకు విక్రయించి నష్టపోతున్నారు. తమను ఆదుకోవాలని రైతులు ఎన్నిసార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం దక్కడం లేదు. కేంద్ర ప్రభుత్వం కొన్ని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటిస్తోంది. ఆ ధరల ఆధారంగానే క్రయవిక్రయాలు జరుగుతాయి. ధాన్యం, మొక్కజొన్న, గోదుమలు, పత్తి, కందులు, చెరకు, సోయా తదితర పంటలకు మద్దతు ధర ప్రకటిస్తోంది. కానీ మద్దతు ధర జాబితాలో పసుపు లేదు. మద్దతు ధర లేనందున ఎప్పుడు ఏ ధర ఉంటుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టపడి పసుపు పండిస్తే వ్యాపారులు ధర నిర్ణయించే దుస్థితి ఉంది. ఇలాంటి దుస్తితి ఏ పంటకు, ఏ రంగంలో కూడా లేదు. పసుపు దీర్ఘకాలిక పంట. తొమ్మిది నెలలు సాగు చేయాలి. ఆ తర్వాత ఉడకబెట్టి గంజ్‌లోకి తీసుకెళితే తీవ్ర నిరాశ ఎదురవుతోంది. గంజ్‌లో పసుపును కుప్పగా పోస్తారు. వ్యాపారులు వచ్చి ధర చెబుతారు. ఆ ధరకు రైతు కచ్చితంగా విక్రయించాల్సిందే. నాకు ధర రాలేదు. నేను విక్రయించను అనే పరిస్థితి ఉండదు. తెల్లారితే ఆ ధర కూడా రాదు. కుప్పలు ఎత్తి గోదాంలలో పెట్టే పరిస్థితుల్లో కూడా ఉండరు. పసుపు సాగునకు ఎకరాన రూ.లక్షకు పైగా పెట్టుబడి అవుతుంది. సగటు దిగుబడి 17.18 క్వింటాళ్లు మాత్రమే ఉంది. అంటే క్వింటా ఉత్పత్తికి రైతులు ఆరువేల పైన ఖర్చు చేస్తున్నారు. మార్కెట్‌లో మాత్రం ఆ ధర రావడం లేదు. మార్కెట్‌లో ధర ఉన్నప్పటికీ వ్యాపారులు ధర పెంచడం లేదు. సీజన్‌లో బాగా తగ్గిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాకు ఆరువేల నుంచి ఎనిమిది వేల ధర ఉంది. పూర్తిస్థాయిలో సీజన్ ప్రారంభం కాలేదు. నెల రోజుల్లో సీజన్ ప్రారంభమవుతుంది. అప్పటి వరకు ధర దించేస్తారు. జూలై, ఆగస్టులో క్వింటాకు 8, 9 వేల ధర పలికింది. ఆ సమయంలో రైతుల వద్ద సరుకులేదు. నిల్వచేసుకున్న వ్యాపారులు విక్రయించి సొమ్ము చేసుకున్నారు.

అనేక ఏళ్లుగా పోరాటం..

ఆర్మూర్ ప్రాంతంలో ప్రతియేడు సుమారు 32 వేల ఎకరాల్లో పసుపు పంట సాగు చేస్తారు. పసుపు పంటకు ఆర్మూర్ ప్రాంతమే ప్రసిద్ధి. ఈ డివిజన్‌లో సాగయినంత విస్తీర్ణంలో పసుపు దేశంలో ఏ డివిజన్‌లోనూ సాగులో లేదు. వంశపారపర్యంగా సాగు చేస్తూ వస్తున్నారు. ఎన్ని నష్టాలొచ్చినా పసుపు సాగును మానుకోవడం లేదు. పసుపునకు మద్దతు ధర కల్పించాలని, బోర్డు ఏర్పాటు చేయాలని రైతులు అనేక ఏళ్లుగా కోరుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కలెక్టరేట్ ముట్టడి, జిల్లా బంద్, రహదారుల దిగ్బంధం, ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా వంటి కార్యక్రమాలు చేపట్టారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాకు సుష్మస్వరాజ్, రాజ్‌నాథ్ సింగ్, వెంకయ్య నాయుడు వంటి బీజేపీ అగ్రనాయకులు సంఘీభావం తెలిపారు. ప్రస్తుతం బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ సైతం నిర్లక్ష్యం చేసింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్ పసుపు రైతుల సమస్యలు తెలుసుకోవడానికి తమ పార్టీ ప్రతినిధులను ఆర్మూర్‌కు పంపారు. ఈ తర్వాత కూడా రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదు.

ఎర్రజొన్నలదీ అదే పరిస్థితి..

ఎర్రజొన్న రైతులకు కూడా ప్రతియేడు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎర్రజొన్నలు పూర్తిగా విత్తన పంట. ఆర్మూర్ ప్రాంతంలో సుమారు 40 వేల ఎకరాల్లో సాగవుతోంది. ఉత్తర భారత దేశంలో వీటిని గడ్డివిత్తనాలుగా వాడుతారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధర పెంచడం లేదు. రెండేళ్ల క్రితం క్వింటాకు నాలుగు వేలకు పైన పలికిన ధర గత సంవత్సరం రెండు వేలకు పడిపోయింది. ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా ఎర్రజొన్నలు కొనుగోలుచేస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశముంది.

నేడు ఆలూర్‌లో కాంగ్రెస్ సదస్సు..

మద్దతు ధర లేదని పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో విధానం రూపొందించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ శనివారం ఆర్మూర్ మండలం ఆలూర్‌లో రైతు సదస్సు నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. రైతుల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ విధానం రూపొందిస్తారు.

నేడు జిల్లాకు టీపీసీసీ అధ్యక్షుడి రాక

నిజామాబాద్, జనవరి 5, (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేడు జిల్లా పర్యటనకు రానున్నారు. ఆర్మూర్ మండలం ఆలూరులో ఆయన పసుపు రైతులతో సమావేశం కానున్నారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటారు. రైతులకు సంబంధించిన పార్టీ పాలసీని కూడా ఆయన ప్రకటించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరపున ఆలూరులో జరిగే రైతు సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పసుపు, ఎర్రజొన్న రైతులను ఆహ్వానించారు. సుమారు 2వేల మందితో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో నిజాం కాలం నుంచి పసుపు సాగు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా పసుపు రైతుకు సరైన మద్దతు ధర రావడంలేదు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఎదురవుతోంది. పసుపు రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయి? ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వం ఎంతధర ఇస్తే రైతుకు గిట్టుబాటు ధర అవుతుంది? మార్కెట్‌లో రైతులకు కల్పిస్తున్న పరిస్థితులు ఎలా ఉన్నాయి? అనే అంశాలపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులతో చర్చిస్తారని పార్టీ నేతలు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలో ఈ కార్యక్రమం జరుగుతున్నందున మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి ఏర్పట్లను చేస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడితో పాటు రాష్ట్ర పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు కోదండరెడ్డి, జిల్లాకు చెందిన మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, శాసన మండలి ప్రతిపక్షనేత షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీ ఆకుల లలితలతో పాటు సీనియర్ నేతలంతా హాజరవుతున్నారు.

సదస్సును విజయవంతం చేయాలి..
- కన్వీనర్ మార చంద్రమోహన్

ఆర్మూర్ రూరల్, జనవరి 5: ఆర్మూర్ మండలం ఆలూర్‌లో ఈనెల 6వ తేదీన నిర్వహించనున్న రైతు సదస్సును విజయవంతం చేయాలని సదస్సు కన్వీనర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్ కోరారు. సదస్సులో మద్దతు ధర గురించి ఎర్రజొన్న, పసుపు రైతుల అభిప్రాయాలు తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ తమ విధివిధానాలను రూపకల్పన చేస్తుందని ఆయన అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ మండలాలకు చెందిన ఎర్రజొన్న, పసుపు పండించే రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అనంతరం నిజామాబాద్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ యాల సాయరెడ్డి, కల్లెం బోజారెడ్డిలతో కలిసి సభా స్థలిలో ఏర్పాట పరిశీలించారు.


సభా స్థలిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాలుగో విడత మిషన్ కాకతీయకు అనుమతి

నిజామాబాద్, జనవరి 5, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడత మిషన్ కాయతీయ పథకానికి అనుమతి ఇచ్చింది. చెరువుల పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేసింది. టెండర్లను పిలిచి ఒప్పందాలు చేయాలని కోరింది. కాంట్రాక్టర్‌లతో చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సాగునీటిశాఖ అధికారులు టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 20శాతం కింద నాలుగో విడతలో భాగంగా 109 చెరువులకు అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సూచించిన చెరువులకు ఎస్టిమేషన్లు తయారుచేసి పంపించారు. జిల్లా నుంచి 109 చెరువులను పంపించగా, వాటిలో 107 చెరువులకు అనుమతులు ఇచ్చింది. వీటిలో 59 చెరువులను 17.05 కోట్లతో పునరుద్ధరించేందుకు జీవోలను విడుదల చేసింది. మిగతా చెరువులకు మరో వారంలోపు జీవోలను విడుదల చేయనుంది. ప్రభుత్వం నాలుగో విడత కింద చెరువులను మంజూరు ఇవ్వడంతో టెండర్లను పిలిచేందుకు ఏర్పట్లను చేస్తున్నారు. ఈ ప్రొక్యూర్‌మెంట్ కింద టెండర్లను పిలుస్తున్నారు. కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకున్న తర్వాత వచ్చే నెలలో పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మొదట నీళ్లులేని చెరువులో పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో నాలుగో విడత చెరువులు మంజూరు అయినా, మూడో విడతలోని చెరువుల పనులు కొన్ని మిగిలే ఉన్నాయి. వాటిని మొదట పూర్తిచేసేందుకు దృష్టిపెడుతున్నారు. జిల్లాలో మొత్తం 3,251 చెరువులు ఉన్నాయి. వీటిలో మొదటి విడత కింద 654 చెరువులకు అనుమతులు ఇచ్చారు. వీటిలో 678 చెరువులు పూర్తయ్యాయి. వీటిలో 6 చెరువులు కాంట్రాక్టర్ల సమస్య వల్ల ఆగిపోయాయి. ఈ చెరువుల పనులు కూడా దాదాపు పూర్తయ్యే స్థితికి వచ్చాయి. జిల్లాలో రెండో దశ మిషన్ కాకతీయ కింద 674 చెరువులను మంజూరు చేశారు. వీటిలో 674 చెరువులు అగ్రిమెంట్లు అయ్యాయి. వీటిలో 355 చెరువులు పూర్తయ్యాయి. మిగతా చెరువుల పనులు పురెగతిలో ఉన్నాయి. మూడో విడత కింద జిల్లాలో 377 చెరువులను మంజూరు చేశారు. వీటిలో 376 చెరువులకు అగ్రిమెంట్లు అయ్యాయి. జిల్లాలో మూడో విడత కింద కొన్ని చెరువులు పూర్తికాగా, మరికొన్ని చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయి. గత సంవత్సరం చెరువులలో నీళ్లు ఉండడం వల్ల సమస్యలు ఎదురయ్యాయి. పనులు వేగంగా జరగలేదు. ఈ సంవత్సరం కూడా వర్షాకాలంలో కొన్ని చెరువులలలో నీళ్లు ఉండడంతో సమస్య ఎదురయింది. జిల్లాలో మొదటి విడత కింద 233 కోట్ల రూపాయలను చెరువల పునరుద్ధరణ కోసం నిధులను విడుదల చేశారు. రెండో విడత కింద చెరువుల పనురుద్ధరణకు 226 కోట్ల రూపాయలు, మూడో విడత కింద 152 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయింపులు చేసింది. ఈ చెరువుల పనుల ఆధారంగానే బిల్లుల చెల్లింపులు చేస్తున్నారు. ఈ చెరువుల పనులలో క్వాలిటీ చూసిన తర్వాతనే చెల్లింపులు చేస్తున్నారు. థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోలింగ్ ద్వారా వీటిని పరిశీలిస్తున్నారు. ప్రభుత్వం నాలుగో విడత చెరువులకు ఇచ్చిన జీవోలకు అనుగుణంగా టెండర్లు పలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సాగునీటి శాఖ జిల్లా అధికారి రాధాకిషన్‌రావ్ తెలిపారు. ఇప్పటికి 59 చెరువులకు జీవోలు విడుదల అయ్యాయని అన్నారు. రెండు, మూడో విడత చెరువులు నిర్ణీత సమయంలో పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్, జనవరి 5: మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని, బాల్యం నుంచే ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని కేజీబీవీలో మూడు రోజుల పాటు షీ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థినుల కరాటే శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కరాటేలాంటి మార్షల్ అర్ట్స్‌లో ప్రావీణ్యం సంపాదిస్తే విద్యార్థినిలు మానసికంగా చురుకుగా వుంటారన్నారు. విద్యార్థినులు చదువుతో పాటు కరాటే క్రీడల్లో పాల్గొనాలని, దీని వల్ల విద్యార్థినులు ఆరోగ్యంగా వుంటారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించారని, విద్యార్థులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందజేస్తున్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి వుందని, ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని మంచిపౌరులుగా ఎదగాలని ఇన్‌చార్జి కలెక్టర్ అకాంక్షించారు. అనంతకం శిక్షణలో పాల్గొన్న వారికి మెమొంటోలను అందజేశారు. వివిధ కేజీబీవీల నుంచి నలుగురు పీఈటీలు, విద్యార్థినిలు శిక్షణలో పాల్గొని మెలకువలు నేర్చుకుని వారి పాఠశాలలో తమ విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో నాంపల్లి రాజేష్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లు, వైస్ చైర్మన్ లింగాగౌడ్, తహసీల్దార్ రాజేందర్, మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి లింగయ్య, జీసీడీవో స్వర్ణలత, లక్ష్మీ, రవి పాల్గొన్నారు.


విద్యార్థినులకు మెమొంటోలు అందజేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

వసతి గృహ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి..

నిజామాబాద్ అర్బన్, జనవరి 5: రాబోయే పదో తరగతి పరీక్షల్లో వసతి గృహ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో గల షెడ్యూల్ కులాల వసతి గృహంలో పదో తరగతి విద్యార్థుల ప్రేరణ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎస్‌సీ తొలిమెట్టు లాంటిదని, ఇందులో పాస్ అయితేనే ఉన్నత చదువులకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత శిక్షరాలకు చేరాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకోసం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్న దృశ్యా బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలన్నారు.

నేడు టీఎన్‌జీవోస్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం

సుభాష్‌నగర్, జనవరి 5: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో శనివారం స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు అలుక కిషన్ తెలిపారు. నగరంలోని టీఎన్‌జీవోస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష, కారదర్శులు అలుక కిషన్, సతీష్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ కవిత, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, రూరల్ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు కారం రవీందర్, రాజేందర్లు హాజరవనున్నారని తెలిపారు. అనంతరం డైరీని ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ హాజరుకావడానికి ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అనుమతి ఇచ్చారన్నారు. ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు ఈ సందర్భంగా కోరారు.





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ______
2. IRF ______
3. RICME ______
4. MMCOISIONRE ______
5. SPINEORCT ______


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

మాతృ ప్రేమ.. గోమాత ప్రేమ



రుద్రూరు, జనవరి 5: పిల్లల ఆకలి తల్లికే తెలుస్తుందంటారు. అది మనుషులకైనా.. పశువులకైనా.. దానినే అమ్మ ప్రేమ అని పెద్దలు, కవులు అంటుంటారు. ఇందుకు నిదర్శనం రుద్రూరు మండల కేంద్రంలోని క్రిష్ణ మందిరం వద్ద దేవునికి విడిచిన గోమాత శుక్రవారం తన పిల్లలు కాకపోయినా తన జాతి పిల్లలు మూడు దూడలకు ఒకేసారి పాలిచ్చింది. ఆ దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.

మొసలి బాబోయ్.. మొసలి



మెండోర, జనవరి 5 : జిల్లాలోని మెండోర మండలం సోన్‌పేట్ గ్రామ ఊర చెరువులో శుక్రవారం ఉదయం మొసలి ప్రత్యక్ష మయింది. గ్రామం పక్కనే ఉన్న చెరువులో బండ మీద మొసలి కనబడడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. చెరువులో ఇంకా మొసళ్లు ఉండవచ్చని గామస్థులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించి చెరువులో ఉన్న మొసలిని పట్టుకొని పెద్ద జలాశయానికి తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తడపాకల్ పాఠశాలను సందర్శించిన

రాష్ట్ర పరిశీలక బృందం



విద్యార్థులతో మాట్లాడుతున్న పరిశీలక బృందం సభ్యులు

ఏర్గట్ల, జనవరి 5: మండలంలోని తడపాకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న త్రీఆర్ఎమ్‌ను రాష్ట్ర పరిశీలక బృందం శుక్రవారం సందర్శించింది. పాఠశాలలో జరుగుతున్న నిరంతర సమగ్ర ముల్యాంకనం, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. బృందం సభ్యుడు దామోదర్ మాట్లాడుతూ పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పల్లె ప్రగతి'.. అధోగతి!

» నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం » రికార్డులకే పరిమితమవుతున్న పల్లె ప్రగతి పథకం » జిల్లాలో ఆరు మండలాల గుర్తింపు » 51 గొర్రెలు, మేకల యూనిట్ల పంపిణీ

తెలంగాణ పల్లె ప్రగతి పథకం

తాడ్వాయి, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె ప్రగతి పథకం నీరుగారుతోంది. రాష్ట్రంలో ఫైలెట్ ప్రాజెక్టు కింద పల్లె ప్రగతిలో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఆరు మండలాలను గుర్తించారు. ఆరు మండలాలలో పల్లె ప్రగతి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామాల్లోని నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. జిల్లాలోని అన్ని మండలాల్లో కాకుండా కేవలం అప్పటి ఉమ్మడి జిల్లాల్లో 5 మండలాలను ఎంపిక చేసింది. ఈ మండలాల్లో పల్లె ప్రగతి కార్యక్రమాలను ప్రారంభించింది. గత మూడు సంవత్సరాల క్రితం పల్లె ప్రగతి ప్రారంభించిన ఈ పథకం పనితీరు అధ్వాన్నంగా ఉంది. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న తీరుగా ఈ పథకం పనితీరు కొనసాగుతుంది. అప్పటి ఉమ్మడి జిల్లాల్లో తాడ్వాయి, గాంధారి, మాచారెడ్డి, బిచ్కుంద, జుక్కల్ మండలాలను ఈ పథకం కింద ప్రభుత్వం ఎంపిక చేసింది. కామారెడ్డి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత మరో నూతన మండలంగా ఏర్పాటు అయిన పెద్దకొడప్‌గల్ మండలాన్ని పల్లె ప్రగతి కింద ఎంపిక చేశారు. ఈ మండలాల్లోని ప్రజల జీవన స్థితిగతులను పూర్తిస్థాయిలో గుర్తించాలని ప్రభుత్వం భావించింది. ప్రతి గ్రామంలో బీపీఎల్ కింద ఉన్న కుటుంబాలను ప్రత్యేకంగా గుర్తించి వారికి చేదోడువాదోడుగా నిలవాలని సకంల్పించింది. కాని ప్రభుత్వం ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మండలాల్లోనే ప్రగతి సాధించలేకపోయింది. ఈ పథకం కింద ముందుగా గ్రామాల్లోని నిరుపేద ఎస్సీ లబ్ధిదారులకు గొర్రెల, మేకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గ్రామాల్లో ముందుగా సంఘాలను ఏర్పాటు చేసింది. ఒక్కో సంఘంలో 15 నుంచి 20 మంది లబ్ధిదారులు ఉండేలా ప్రభుత్వం సంఘాలను రూపొందించింది. ఒక్కో సభ్యుడికి 5 గొర్రెలు, ఒక పొటేలు లేదా 5 మేకలు ఒక మేక పోతు ఇవ్వాలని అధికారులు నిర్దేశించారు. ఈ గొర్రెలు, మేకలతో సదరు లబ్ధిదారులు జీవనోపాధి పొందేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే 5 మండలాల్లోని లబ్ధిదారులకు గొర్రెలు, మేకలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



తాడ్వాయిలో నిర్మించిన గొర్రెల మేకల షెడ్

పల్లె ప్రగతికి ప్రత్యేక నిధులు రావడం లేదు..



పల్లె ప్రగతి పథకానికి ప్రత్యేకంగా నిధులు రావడం లేదు. దీంతో పల్లె ప్రగతి కింద గ్రామాల్లో వేరే అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోతున్నాం. గతంలో వచ్చిన నిధులతో ఎస్సీ లబ్ధిదారులకు గొర్రెలు, మేకలు అందించాం. అనంతరం వ్యవసాయ ఉత్పత్తిదారులు సంఘాలను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం సంఘాలను ఏర్పాటు చేస్తునే ఉన్నాం. - సిహెచ్ గంగారెడ్డి, అగ్రికల్చర్ సీసీ

51 యూనిట్లకు గొర్రెలు, మేకల పంపిణీ..

జిల్లాలో మొత్తం 51 యూనిట్లకు గొర్రెలు, మేకలు పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్‌కు రూ. 50 వేల విలువైన గొర్రెలు, మేకలు అందించారు. ఒక్కో యూనిట్‌లో 5 మేకలను లేదా 5 గొర్రెలను అందించారు. ఈ గొర్రెలు, మేకలతో సదరు లబ్ధిదారులు జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని భావించారు. కాని చాలా మంది లబ్ధిదారులు ఇప్పటికే తమ గొర్రెలు, మేకలను విక్రయించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గొర్రెలు, మేకలతో వారి కుటుంబాలు బాగు చేయాలని ప్రభుత్వం బావించిన ఫలితం లేకుండా పోయింది. కొన్ని గొర్రెలు మేకలు వ్యాధులతో మృత్యువాత పడగా మరికొన్ని విక్రయించుకున్నారు. సదరు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గొర్రెలు, మేకల యూనిట్లు సక్రమంగా ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. కాగా కామారెడ్డి జిల్లాలో గొర్రెలు, మేకల కోసం ప్రత్యేకంగా యూనిట్‌కు ఒకటి చొప్పున 51 షెడ్లను నిర్మించారు. ఒక్కో షెడ్డుకు ప్రభుత్వం రూ.1.50 లక్షలు ఖర్చు చేసింది. ఒక్కో గ్రామంలో 15 నుంచి 20 మంది సభ్యులకు చెందిన గొర్రెలు, మేకలు ఇందులో ఉండడం కోసం ఏర్పాట్లు చేసింది. ఒక్కో గ్రామంలో లబ్ధిదారులకు రూ.7.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు నిధులు వెచ్చించి గొర్రెలు, మేకలు అందించారు. తాడ్వాయిలో 8 యూనిట్లు, మాచారెడ్డిలో 7 యూనిట్లు, గాంధారిలో 3 యూనిట్లు, బిచ్కుందలో 10 యూనిట్లు, జుక్కల్‌లో 23 యూనిట్లు మంజూరు చేసి గొర్రెలను పంపిణీ చేశారు.



'ఆంధ్రజ్యోతి' పరిశీలన

గొర్రెలు, మేకల యూనిట్లకు రుణాలు అందించాం..



కామారెడ్డి జిల్లాలో ప్రత్యేకంగా పల్లె ప్రగతి కింద ఎంపిక చేసిన 5 మండలాల్లో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద గొర్రెలు, మేకల యూనిట్లకు రుణాలు మంజూరు చేశాం. ఒక్కో లబ్ధిదారుడికి రూ.50 వేల విలువైన గొర్రెలు, మేకలు అందించాం. ఇప్పటికి జిల్లాలో 110 సంఘాలు ఏర్పాటు చేశాం. ఈ సంఘాలను మరింత బలోపేతం చేస్తాం. - ఎం.సాయిలు, డీపీఎం, కామారెడ్డి

తాగునీటి పథకానికి మోక్షమెప్పుడో?

» రూ.13.6కోట్లతో నిర్మించిన తాగునీటి పథకం ప్రారంభం కాని వైనం

'ఆంధ్రజ్యోతి' ఫోకస్

అది రెండు మండలాల ప్రజలకు తాగునీరందించే పథకం. ఈ పథకం మంజూరై 7 సంవత్సరాలు అవుతుండగా దీని నిర్మాణ పనులకు నాలుగేళ్లకాలం పట్టింది. నిర్మాణం పూర్తై మూడేళ్లవుతున్నా ఈ నీటి పథకం ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేకపోయింది. దీంతో రెండు మండలాల ప్రజలకు తాగునీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే..



మాల్తుమ్మెద గుట్టపై నిర్మించిన ఓహెచ్ డీఆర్ ట్యాంక్

నాగిరెడ్డిపేట, జనవరి 5 : కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని గొలిలింగాల్ గ్రామం వద్ద మంజీర నది ఒడ్డున రూ. 13.6కోట్లతో తాగునీటి పథకం మంజూరైంది. ఈ నీటి పథకం నాగిరెడ్డిపేట, లింగంపేట మండలాలకు చెందిన 41 గ్రామాలకు తాగునీరు అందించేందుకు గాను 2010-11 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హాయంలో రూ.13.6 కోట్ల రూపాయలతో ఈ తాగునీటి పథకాన్ని మంజూరు చేశారు. నాగిరెడ్డిపేట మండలంలోని 28 గ్రామాలకు గాను లింగంపేట మండలంలోని 13 గ్రామాలకు ఈ నీటి పథకం ద్వారా నీరందించాల్సిఉంది. 2010-11 సంవత్సరంలో నీటి పథకం పనులు మంజూరై నిర్మాణం పనులు ప్రారంభమైన పనులు వేగవంతంగా జరగకపోవడంతో ఈ నీటి పథకం పూర్తి కావడానికి నాలుగెళ్ల కాలం పట్టింది. ఎట్టకేలకు 2014 సంవత్సరంలో నిర్మాణం పనులు పూర్తయ్యాయి. 2 మండలాల గ్రామాలకు పైప్‌లైను పనులు జరిపి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అప్పట్లోనే ట్రయల్‌రన్ జరిపి నీటి పథకం పనితీరును పరిశీలించారు. నీటి పథకం ప్రారంభానికి అప్పట్లో సన్నాహాలు జరపగా మంజీరనదిలో నీరు లేకపోవడంతో ప్రారంభోత్సవకార్యక్రమాన్ని అధికారులు వాయిదా వేసుకున్నారు. 2016-17 సంవత్సరాల్లో భారీగ వర్షాలు కురవడంతో మంజీర నది పూర్తిగా నీటితో నిండి ఉప్పొంగి ప్రవహించింది. ఇటీవలే సింగూరు నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీరు వదలడంతో మంజీరలో పుష్కలంగా నీరు ఉన్నాయి. దీంతో ఈ నీటి పథకాన్ని ప్రారంభించాల్సి ఉంది. 2 మండలాల్లో వేసిన పైప్‌లైన్ల లీకేజీ కారణంగానే నీటి పథకం ప్రారంభానికి తీవ్ర జాప్యం జరుగుతుందని తెలుస్తుంది. పైప్‌లైన్ల పనులు నాణ్యతగా జరగకపోవడమే దీనికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. లీకేజీలను పూర్తి చేసి నీటి పథకాన్ని ప్రారంభిస్తామని గత సంవత్సరం వేసవి నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్న ఇప్పటికి అమలు కావడం లేదు. పైప్‌లైన్ల లీకేజీపోచారం గ్రామం నుంచి రాఘవపల్లి గ్రామం వరకు సరి చేసినట్లు సుమారు 12 గ్రామాల వరకు నీటి పథకం నీరందించేందుకు సిద్దంగా ఉందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని వేసవి రాకముందే ఈ నీటి పథకాన్ని ప్రారంభించి 2 మండలాల ప్రజల దాహర్తినీ తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ అసమర్ధత వల్లే ప్రారంభం కాలేదు..



ప్రభుత్వం అసమర్ధత కారణంగానే 2 మండలాలకు సంబంధించిన తాగునీటి పథకం ప్రారంభం కావడంలేదు. స్వర్గీయ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ నీటి పథకాన్ని మంజూరు చేశారు. నిర్మాణం పూర్తై సంవత్సరాలుగడుస్తున్నా మంజీరలో పుష్కలంగా నీరు ఉన్న ఈ నీటి పథకాన్ని అధికారులు ప్రారంభించడం లేదు. -ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, మండల నాయకుడు

నీటి పథకాన్ని వినియోగంలోకి తేవాలి..



కోట్ల రూపాయలు వెచ్చించి నీటి పథకాన్ని నిర్మించి ప్రారంభించడం లేదు. దీంతో 2 మండలాల ప్రజలకు తాగునీరు అందించలేకపోతున్నారు. గతంలో మంజీరలో నీరు లేనికారణంగా నీటి పథకాన్ని ప్రారంభించడం లేదు. ప్రస్తుతం మంజీరలో నీరు ఉన్న దీని ప్రారంభం గురించి పట్టించుకోని ప్రారంభించి తాగునీరు అందించాలి. -దివిటి రాజ్‌దాస్, తెలుగు దేశం పార్టీ మండల నాయకుడు

ఆన్‌లైన్ సేవలకు అంతరాయం

» తపాల శాఖలో ఆన్‌లైన్ కోసం గంటల తరబడి ఎదురుచూపులు » ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖాతాదారులు

జన దృష్టి

ఎడపల్లి, జనవరి 5 : మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలశాఖ నూతన విధానాలను అవలంభిస్తూ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే ధృడసంకల్పవంతో కేంద్ర ప్రభుత్వ తపాల శాఖలో ప్రతిష్టాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. లక్షల సంఖ్యలో ఖతాదారులకు వివిధ రకాలుగా 30కిపైగా సేవలందిస్తున్న తపాల శాఖ ఆన్‌లైన్ సేవలందించే దిశగా అడుగులేసింది. అయితే గత ఎడాది నుంచి పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభించింది. అయితే అప్పటి నుంచి ఇంకా ఆన్‌లైన్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో రాలేకపోగా కొన్ని సాంకేతిక కారణాలతో ప్రస్తుతం అందుతున్న సేవలకు అంతరాయం తప్పటం లేదు. ఈ ప్రభావం తపాల శాఖ సర్వీసులను అధికంగా వినియేగించుకుంటున్న గ్రామీణ ప్రజలపై ఎక్కువ భారం పడుతూనే ఉంది. ఇవన్ని ఇంకా గ్రామీణ ప్రజలకు పూర్తిస్థాయిలో సమాచారం లేక మండలంలోని కార్యాలయానికి పరుగులు తీస్తు గంటల తరబడి క్యూ కడుతున్నారు. అయితే జిల్లాలో ప్రసుత్తతం తపాల శాఖ 3 ప్రధాన కార్యాలయాలు, 61 మండల కేంద్రంలో మండల స్థాయి కార్యాలయాలలో సేవలు అందుతున్నాయి. వీటిలో నిత్యం లక్షల సంఖ్యలో ఖాతాదారులు, కొట్ల రూపాయల లావాదేవిలు కొనసాగుతాయి. అయితే గత కొన్నిరోజులుగా తపాలశాఖలో ప్రారంభమైన ఆన్‌లైన్ సేవలకు సిగ్నల్ రూపంలో అంతరాయం కలగడంతొ ఖాతాదారులు ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పట్కైన తపాల శాఖ ఉన్నత అధికారులు ఆన్‌లైన్ సేవలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఉందని ఖతదారులు పేర్కొంటున్నారు.



ఇవీ సేవలు..

ప్రస్తుతం తపాలశాఖలో రిజిస్ట్రేషన్, వేగంగా పోస్టుచేయడం, తపాలజీవిత బీమా, ఎన్‌ఎస్ఈ, కేవీపి, సూకన్యయోజన, గ్రామీణ జీవిత బీమా, తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించిన సేవలతోపటు కొత్తగా ఆధార్ కార్డు చెర్పులు, మార్పులు, సవరణలు, ఇలా పలురకాలసేవలను అందిస్తోంది.

మార్పులేదు..

తపాల శాఖలో గత కోన్నిరోజులుగా ఎదురవుతున్న ఆన్‌లైన్ సేవల విషయంలో అంతరాయంపై పలుమార్లు ఇప్పటికే డివిజన్, జిల్లా స్థాయి తపాలశాఖ అధికారులకు మోరపెట్టుకుంటున్న సమస్య పరిష్కారం కావటంలేదు. కాని తపాల కార్యాలయానికి వచ్చి ఆన్‌లైన్ పనులుకాని ఖాతాదారులు పేడమోహంతో వెనుదిగుతులు అసభ్య పదజాలంతో దుషిస్తున్నారని కొందరు మండల తపాలశాఖ అధికారులు పేర్కొంటున్నారు. మిషన్ భగీరథ పనుల కారణంగా బిఎస్ఎన్ఎల్ లైన్ వ్యవస్థకు అక్కడక్కడ అంతరాయం కలగడంతో ఆన్‌లైన్ సమస్య తలెత్తింది. ఇది త్వరలో సర్దుకుంటుంది. మేజర్‌సమస్యకాదని తపాలశాఖ జిల్లా సహయ పర్యవేక్షణ అధికారి నీరంజన్ తెలిపారు.

సర్కస్ ఫీట్లు చేయాల్సిందే!

'బొమ్మ' పలుకు

విద్యార్థులకు బస్సు ప్రయాణం ప్రాణాలతో చెలగాటంగా మారింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో పాటు పాఠశాలలు, కళాశాలల సమయం ఒకే సారి కావడంతో వివిధ గ్రామాల నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి రావాలన్నా, జిల్లా కేంద్రం నుంచి గ్రామాలకు వెళ్లాలన్నా ఉదయం, సాయంత్రం వేళలో విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు. బస్సులో సీటు దొరకాలన్నా.. గమ్యస్థానం చేరాలన్నా ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ప్రయాణం చేయాల్సిందే..

-ఫొటో గ్రాఫర్, కామారెడ్డి



బస్సులో సీటు దొరకాలంటే ఈ ఫీట్లు తప్పవు మరి..







ప్రమాదకరంగా ఫుట్ బోర్డుపై ప్రయాణిస్తున్న విద్యార్థులు



కలెక్టరేట్ ఎదుట వామపక్ష పార్టీల ధర్నా

నిజామాబాద్‌అర్బన్, జనవరి 5: మహారాష్ట్రలోని కోరేగావ్ యాత్రికులపై దాడికి నిరసనగా వామపక్ష విద్యార్థి, ప్రజాసంఘాలు ఆందోళన చేశాయి. మోదీ ప్రభుత్వం మతోన్మాద దాడులను ప్రోత్సహిస్తుందని విమర్శిం చాయి. శుక్రవారం ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ, పీవైఎల్, పీవోడబ్ల్యూల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మతోన్మాదం పెరిగిపోయిందని విమర్శించాయి. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పూర్ భూమయ్య, భాగ్యరాజ్, మురళి, రవి, శివకుమార్, సరిత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

‘వాహన’ సవరణ బిల్లుపై భగ్గుమన్న కార్మిక సంఘాలు

- మోటారు వాహన చట్టం సవరణతో ఆర్టీసీకి నష్టం
- ప్రైవేటుకు కేంద్రం దాసోహం
- ఉద్యోగ, కార్మిక నేతల ఆందోళన

సుభాష్‌నగర్, జనవరి 5: కేంద్రం ప్రతిపాదించిన మోటారు వాహన చట్టం సవరణ బిల్లుపై నిజామాబాద్ రీజియన్ వ్యాప్తంగా వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ బిల్లుతో ప్రభుత్వం రంగంలోని ఆర్టీసీకి అపార నష్టం వాటిల్లు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవార టీఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని డిపోల ఎదుట మధ్యాహ్న భోజన సమయంలో ధర్నాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా యూని యన్ నేత శ్రీనివాస్ మాట్లాడుతూ మోటారు వాహన చట్టం సవరణ బిల్లు తీసుకురావడం రవాణా రంగాన్ని ప్రైవేటు వారికి ధారాదత్తం చేయడం కోసమే నని విమర్శించారు. కేంద్ర సర్కారు ప్రైవేటుకు లబ్ధి చేకూర్చేందుకే ఈ బిల్లు రూపొందించి దన్నారు. ఈ బిల్లుతో ప్రభుత్వం రంగంలో నడుస్తున్న ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ నడుపుతున్న రూట్లను ప్రవేటు వారికి దక్కేలా టెండర్‌లు నిర్వహిస్తారని.. ఆర్టీసీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోటారు సవరణ బిల్లు ప్రవేశపెడితే ఆటో క్యాబ్‌లకు ఎర్ర తివాచీ పరచడమే అన్నారు. ఈ ధర్నాలో టీఎంయు నాయకులు మురళి, నాగరాజు, శేఖర్, నర్సయ్య, దేవరాం, సంజయ్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అబ్బన్న, సాయిప్రసాద్, సాయిలు, వందల మంది ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆర్టీసీ యూనియన్ల నాయకులు .

అభివృద్ధి పనులకు కాంగ్రెస్ అండ

- ఎమ్మెల్సీ ఆకుల లలిత

నిజామాబాద్ అర్బన్, జనవరి 5: అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ, తాను అండగా ఉంటానని ఎమ్మెల్సీ ఆకుల లలితా అన్నారు. శుక్రవారం నగరంలోని 40వ డివి జన్‌లో రూ.5 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్, రూ.5 లక్షలతో శ్లాబ్ కల్వర్టు, రూ.4.80 లక్షల వ్యయంతో కంఠేశ్వర్ ప్రాంతంలోని కుర్మవాడ స్మశానవాటిక మరమ్మతు పనులకు ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందాయన్నారు. టీఆర్ఎస్ ఆధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచినా ఏ ఒక్క హామీలు అమలు కావడంలేదన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. నగరంలో కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, అభివృద్ధికి తాను ఎల్లపుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర అధ్యక్షుడు కేశవేణు, నాయకులు సృజన్, ఒడ్డెపు లింగం తదితరులు పాల్గొన్నారు.


దుబ్బ ప్రాంతంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ లలిత

ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ

విద్యార్థి సంఘాల వాదన వినాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షురాలు సౌందర్య

పెద్దబజార్, జనవరి 5: ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటి అన్ని విద్యార్థి సంఘాల అభిప్రాయాలను సేకరించాలని ప్రగతిశీల ప్ర జాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్. సౌందర్య నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడారు. ఫీజుల విషయంలో ప్రభుత్వానికి ప్రశ్నిస్తే ట్రస్మా ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తోందని విమర్శించారు. పది శాతం ఫీజులు పెంచడాన్ని సరైంది కాదన్నారు. విద్యార్థుల తల్లిదం డ్రుల అభిప్రాయాలను సేకరించాలన్నారు. కమిటిలో విద్యార్థి సంఘాల నాయకులను కోరుతుంద న్నారు. పేరెంట్స్‌ను కూడా సభ్యులుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ని విద్యాసంస్థల్లో ఫైర్ సెఫ్టీలు, ప్లే గ్రౌండ్‌లు ఉన్నాయని నిలదీశారు. పీడీఎస్‌యూ నగర ప్రధాన కార్యదర్శి మహేందర్, రాజేశ్వర్, కార్తీక్, మానుష, సౌందర్య, రుక్మిణ, సాయికృష్ణ, ప్రేమ్‌నంద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సౌందర్య

అన్ని కులాలవారికీ కమ్యూనిటీ హాళ్లు

- 12 సంఘాలకు రూ.5 లక్షల వంతున నిధులు.. ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే గణేష్ గుప్త

ఇందూరు, జనవరి 5: నగరంలోని అన్ని కుల సంఘాల వారికీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తన నియోజక వర్గ అభివృద్ధి నిధులను కేటా యిస్తానని ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త తెలిపారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఒకే సారి 12 ఎస్సీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుప్త మాట్లాడుతూ వివిధ కుల సంఘాలకు సంఘ భవనాలు నిర్మించుకోవడానికి నిధులు అందజేస్తున్నా మన్నారు. ప్రస్తుతం వివిధ డివిజన్‌లలోని 12 కమ్యూనిటీ హాళ్ల నిర్మానం కోసం ఒక్కో సంఘానికి రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించామ న్నారు. ఈ మేరకు ఆయా కుల సంఘాల ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఏరియాల వారిగా తమ కార్పొరేటర్‌లతో చర్చించి అవసర మైన చోట కమ్యూనిటీ హాళ్ల కోసం మొత్తం రూ.60 లక్షలు ఇచ్చామన్నారు. తనను ఎవరు సంప్రదించకున్నా కార్పొరేటర్‌లతో చర్చించి నిధులు విడుదల చేస్తున్నామన్నారు. నగర మేయర్ ఆకుల సుజాత, పలువురు కార్పొరేటర్‌లు, ఐసీడీఎస్ రీజినల్ కోఆర్డినేటర్ బంగారు నవనీత, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి కల్యాణ లక్ష్మీ చెక్కుల అందజేత..

పేదింటి ఆడ పిల్లల వివాహాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణ లక్ష్మీ పథకం కింద ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా నిలుస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. శుక్రవారం ఆయన నగర లోని పలు డివిజన్‌లలలో ఇంటింటికి వెళ్లి కల్యాణ లక్ష్మీ చెక్కులను అంద జేశారు. తన వంతుగా నూతన దంపతులకు చీర, షర్ట్ ప్యాంటు, స్వీటు ప్యాకెట్‌ను కానుకగా అంద.జేశారు. అర్బన్‌లోని 16, 18 , 19, 20, 22, 23 డివిజన్‌లలో ఎమ్మెల్యే గుప్త 24 మంది ఇళ్లకు వెళ్లి కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు 75 వేల రూపాయలు అందిస్తున్నా మన్నారు. లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరగకుండా వారి ఇంటికే వెళ్లి చెక్కులను అందజేయడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలి పారు. కార్యక్రమంలో నగర మేయర్ ఆకుల సుజాత, ఆయా డివిజన్‌ల కా ర్పొరేటర్‌లు పాల్గొన్నారు.


ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్ గుప్త, మేయర్ సుజాత

ఆ మాఫియా వెనక అధికార పార్టీ

- సీపీఐ (ఎం.ఎల్) పాపయ్య విమర్శ

పెద్దబజార్, జనవరి 5: వీఆర్‌ఏను బలిగొన్న ఇసుక మాఫియా వెనుక అధికార పార్టీ హస్తం ఉన్నదని సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసి విమర్శించింది. శుక్రవారం పీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసి డివిజన్ కార్యదర్శి ఆకుల పాపయ్య నగరంలోని కోటగల్లిలో గల ఎన్.ఆర్. భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నేరెళ్ల ఘటన వంటిదే ఇదికూడా అని ఆయన వ్యాఖ్యానించారు.అవినీతిని అడ్డుకున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి నిండు ప్రాణాలను బలిగొన్న నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న విషయం తెలుసుకొని దానిని ఆపడానికి వెళ్లిన వీఆర్‌ఏ సాయిలును నిందితులు బెదిరించి చివరకు ట్రాక్టర్‌తో ఢీ కొట్టించి కిరాతకంగా హత్య చేశారని ఆయన అన్నారు. దీనికి ప్రత్యక్ష సాక్షులు ఉన్నా కూడా పోలీసులు మాత్రం ప్రమాదవశాత్తు ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో మృతి చెందాడని కేసు నమోదు చేశారు. నిందితులను కఠినంగా శిక్షిం చాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ స మావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు సరిత, ఎల్‌బీ రవికుమార్, సౌందర్య, అన్వేష్ తదిత రులు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

ఫిబ్రవరి 15, 16 తేదీల్లో

సీపీఐ జిల్లా మహాసభలు

- జిల్లా కార్యదర్శి భూమయ్య

పెద్దబజార్, జనవరి 5: ఫిబ్రవరి 15, 16 తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్య దర్శి కె.భూమయ్య తెలిపారు. శుక్రవారం ఆయన నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ 20వ జిల్లా మహాసభలు నిజామాబాద్‌లో జరుగుతాయన్నారు. ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేసిన కార్య క్రమాలను సమీక్షించుకుని భవిష్యతు కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాకు అవధులు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అండ దండలతోనే ఇసుక మాఫియా నేతలు రెచ్చిపోయి ప్రజల, అధికారుల ప్రాణాలు తీస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా పిట్లం కాందార్ సాయిలుపై జరిగిన ఘటనపై విచారణ జరిపి ఇసుకాసురులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, కాందార్ సాయి లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవా లని డిమాండ్ చేశారు.

ఆహ్వాన సంఘం ఏర్పాటు

జిల్లా మహాసభల కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడిగా గడ్డం వెంకట్‌రెడ్డి, చీఫ్ ప్యాట్రన్లుగా వి.కిషన్‌రావు (బ్యాంక్), వి.విజయపాల్‌రెడ్డి (అడ్వకేట్), ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, కోశాధికారి కె.బో సుబాబు, 13 మంది ఉపాధ్యక్షులు, 13 మంది కార్యదర్శులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులతో కలిమి 50 మందితో ఈ ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

గోపిక నర్సయ్య బంధువులు ఉన్నతాధికారులను సంప్రదించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్

నిజామాబాద్ అర్బన్, జనవరి 5: అబుదాబిలో మరణించిన ధర్పల్లి మండలానికి చెందిన గోపిక నర్సయ్య (ముత్తన్న, గంగవ్వ దంపతుల కుమారు డు) జిల్లా పోలీసు కమిషనర్, కలెక్టర్ కార్యాలయంలో సి-సెక్షన్ సూపరిండెం ట్‌ను కలవాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. నవంబర్ 11న అబుదాబిలో మరణించిన నర్సయ్య మృ తదేహం అక్కడి ఆసుపత్రిలో ఉన్నద న్నారు. నర్సయ్య కుటుంబ సభ్యులు మృతుని పాస్ పోర్టు, ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రావాలని కలెక్టర్ రవీందర్‌రెడ్డి కోరారు. గత ఏడాది నవంబర్ 10 గుండెపోటు రావడంతో నర్సయ్య ఆబుదాబి ఆసుపత్రిలో చేరి అక్కడ మృతిచెందాడన్నారు. దీనిపై సమాచారం ఇచ్చేందుకు సరైన చిరు నామా లేనందున అబుదాబిలోని ఇండి యన్ ఎంబసీ అధికారులు ప్రభుత్వాన్ని తెలిపారన్నారు. మృతునికి చెందిన వారెవరైనా కలెక్టర్ కార్యాలయంలో లేదా పోలీసు కమిషనర్‌ను కలిసి వివరాలు అందజేయాలని కలెక్టర్ కోరారు.



మాట్లాడుతున్న పీడీ వెంకటేశ్వర్లు

'మహిళలూ.. రుణాలను సకాలంలో చెల్లించండి'

డిచ్‌పల్లి, జనవరి 5: మహిళలు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్డీవో పీడీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సమాఖ్య మహిళ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్ధాంతరంగా నిలిచిన మహిళ సంఘాలను తిరిగి పునరుద్ధరించాలన్నారు. డీపీఎంలు, ఏకేపీ సీసీలు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

గ్రామసభల్లో సమస్యలపై ప్రజల నుంచి వినతులు

జక్రాన్‌పల్లి, జనవరి 5: పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ప్రజలు అధికారులకు విన్నవించారు. శుక్రవారం మునిపల్లి, చింతలూరు, కొలిప్యాక్, నారాయణపేట్ గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ప్రజలు గ్రామసభలో విన్నవించారు. ఈ సభలో సర్పంచ్‌లు బాయి సాయన్న, శోభ, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలి: రాజగల్ల

మోపాల్, జనవరి 5: మాదిగ కులస్తులపై కక్ష సాధింపు చర్యగానే కేసీఆర్ ప్రభుత్వం మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేసిందని, వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగల్ల శ్యాం మండల కేంద్రంలో మాట్లాడారు. 23 ఏళ్లుగా శాంతియుతంగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ పోరాటం చేస్తున్నారని తెలిపారు. మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం టీఆర్ఎస్‌కు సిగ్గుచేటన్నారు. మోపాల్ మండల అధ్యక్షుడు దమ్మిడి గంగారాం, వినోద్, పెద్ద గంగారాం, సాయిలు, రాజన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాభివృద్ధికి సహకరించాలి'

ధర్పల్లి, జనవరి 5: గ్రామాభివృద్ధికి సహకరించాలని సితాయిపేట్ సర్పంచ్ భూమేశ్ గ్రామస్థులను కోరారు. శుక్రవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు.. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఉపసర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ మోహన్‌లాల్, విండో డైరెక్టర్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్‌పై దాడికి ఖండన

నిజామాబాద్ రూరల్, జనవరి 5: కామారెడ్డి జిల్లా పొతంగల్ బిల్ కలెక్టర్ హకీల్‌పై దాడిని నిరసిస్తూ రూరల్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శించారు. శుక్రవారం రూరల్ మండలంలో జరిగే గ్రామ సభలను బాయ్‌కాట్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ధర్నాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు.

భూ శుద్ధిని సమీక్షించిన డీఆర్వో

ధర్పల్లి, జనవరి 5: మండలంలో చేపట్టిన భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని డీఆర్వో వినోద్‌కుమార్ శుక్రవారం సమీక్షించారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించాను. ప్రభుత్వ భూములకు సంబందించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. తహశీల్దార్ రమేష్, డిటి మధు, ఆర్ శ్రీనివాస్‌లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

- టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం
- కార్యకర్తల సమావేశంలో బీజేపీ రూరల్ ఇన్‌చార్జి గడ్డం





మాట్లాడుతున్న ఆనంద్‌రెడ్డి.. పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు

డిచ్‌పల్లి, జనవరి 5: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలోని మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని బీజేపీ సత్తా చాటేందుకు సమష్టిగా పనిచేయాలని ఆ పార్టీ రూరల్ ఇన్‌చార్జ్ గడ్డం ఆనంద్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మెంట్రాజ్‌పల్లి శివారులోని గంగారెడ్డి అతిథి గృహంలో జరిగిన బీజేపీ రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులే విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిన ప్రజల ఆశయాలు టీఆర్ఎస్ పాలనలో నెరవేరడం లేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటి తిరిగి ఎండగట్టాలన్నారు. టీఆర్ఎస్ వైఫల్యాలపై ముమ్మరంగా ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో అటు కేంద్రంలో మోదీ నాయకత్వంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని, ఇటు రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారం చేజిక్కించుకోవడం తథ్యమన్నారు. ఆలూరు గంగారెడ్డి, రవీందర్‌గౌడ్, రాజన్న, శ్రీని వాస్ యాదవ్, లింబాగౌడ్, తిరుపతిరెడ్డి, సర్దార్, రాజన్న, సాయన్న, డిచ్‌పల్లి, ధర్పల్లి, ఇందల్ వాయి, జక్రాన్‌పల్లి, సిరికొండ, నిజామాబాద్ రూరల్ మండలాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో ప్రయోగాత్మకంగా సోలార్ వాటర్ ప్లాంట్లు



సోలార్ ప్లాంట్‌ని పరిశీలిస్తున్న ఎంపీపీ

ధర్పల్లి, జనవరి 5: నీటి అవసరాల కోసం గిరిజన తండాల్లో ప్రయో గాత్మకంగా సోలార్ ప్లాంట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కొక్క ప్లాంట్ కోసం రూ.4 లక్షలు వెచ్చించి.. పాత ధర్పల్లి మండలంలోని గౌరారం గ్రామ పంచాయతి పరిధిలో గల బొడ్డిమామిడి తండా, డొంకల్ గ్రామంలోని దేవుని తండాలో సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క ప్లాంట్ కోసం రూ.4 లక్షలు వెచ్చించారు. ఈ ప్లాంట్‌లను శుక్రవారం ఎంపీపీ ఇమ్మడి గోపి పరిశీలించారు. ఈప్లాంట్ వల్ల నీరు నిరంతరం తండావాసులకు అందుతుందన్నారు. ఇదే విధంగా ఇతర తండాలు, గ్రామాల్లో కూడా ప్లాంట్లను ఏర్పాటు చేస్తే తండావాసుల నీటి కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి లక్ష్మీ, వార్డు సభ్యులు, తండా పెద్దలు పాల్గొన్నారు.

'డిచ్‌పల్లిలోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించాలి'



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నేత సాయినాథ్

డిచ్‌పల్లి, జనవరి 5: రూరల్ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉన్న డిచ్‌పల్లి మండల కేంద్రంలోనే రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని నిర్మించాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. నిజామాబాద్‌లో క్యాంప్ కార్యాలయాన్ని నిర్మిస్తే ఆందోళనలు చేస్తామని హెచ్చరించింది. శుక్రవారం పీడీఎస్‌యూ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ డిచ్‌పల్లిలో విలేకరులతో మాట్లాడారు. క్యాంప్ కార్యాలయం అందుబాటులో ఉంటే సమస్యలు త్వరిగత గతిన పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యూ నాయకులు వరుణ్. ప్రసాద్, వినయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు తగ్గించాలి'



జక్రాన్‌పల్లిలో నిరసన తెలుపుతున్న దృశ్యం

జక్రాన్‌పల్లి, జనవరి 5: ప్రైవేటు విద్యా సంస్థలు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల భారాన్ని తగ్గించాలని పీడీఎస్‌యూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం మండల పీడీఎస్‌యూ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద విద్యార్థులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఫీజులు తగ్గించేవారకూ ఆందోళనలకు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి ఎ.రాజు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ హత్య కేసు నిందితులను శిక్షించాలి

- మండల కేంద్రాల్లో వీఆర్‌ఏల నిరసనలు





డిచ్‌పల్లిలో తహసీల్దార్ శేఖర్, జక్రాన్‌పల్లి తహసీల్దార్ సతీష్‌రెడ్డికి వినతి పత్రాలు ఇస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి, జనవరి 5: పిట్లం మండలం కారేగావ్‌లో గురువారం వీఆర్‌ఏ సాయిలును ట్రాక్టర్‌తో ఢీకట్టి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిచ్‌పల్లి మండల వీఆర్‌ఏల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘం అధ్యక్షుడు ఆరెపల్లి రవి మాట్లాడుతూ సాయిలును పొట్టన పెట్టుకున్న ఇసుక మాఫియా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆస్తులను కంటికి రెప్పలా కాపాడుతున్న వీఆర్‌ఎలపై ఇసుక మాఫియా దాడులను నిరోధించాలన్నారు. అనంతరం తహశీల్దార్ శేఖర్‌ను కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి మండల విఆర్‌ఎల సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి, జనవరి 5: విఆర్‌ఏగా పనిచేస్తున్న సాయిలును ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యచేసిన వారిని పట్టుకుని చర్యలు తీసుకోవాలని మండల విఆర్‌ఎలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జక్రాన్‌పల్లిలో తహశీల్దార్ సతీష్‌రెడ్డికి విఆర్‌ఎలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌ఏల సంఘం నాయకులు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు గంగాధర్, పోశన్న, తిరుపతి, కాందార్‌లు పాలొన్నారు.

అవీ.. ఇవీ..

పీఎంజీ ద్వారా ఉపాధి

- ఎంపీడీవో సురేందర్



మాట్లాడుతున్న ఎంపీడీవో సురేందర్

డిచ్‌పల్లి, జనవరి 5: నిరుద్యోగులు వారు ప్రైవేటు బ్యాంకుల ఉపాది కల్పన పథకం ద్వారా రుణాలు పొంది సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సురేందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తయారీ రంగంలో రూ.25 లక్షలు, సేవా రంగంలో రూ.10 లక్షల వరకూ ఈ బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు మీ సేవా ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

గాలికుంటు నివారణ టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

జక్రాన్‌పల్లి, జనవరి 5: మండలంలో ముమ్మరంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం జరుగుతోంది. శుక్రవారం తొర్లికొండ, బ్రాహ్మణ్‌పల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్యాధికారులు వేశారు. బ్రాహ్మణ్‌పల్లిలో పశువులకు ఉప సర్పంచ్ శేఖర్ తొతుల గాలికుంటు నివారణ టీకాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో గొర్రెల పంపిణీ



గొర్రెలను పంపిణీచేస్తున్న భూమిక

జక్రాన్‌పల్లి, జనవరి 5: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలోని గొల్ల కుర్మలకు ప్రభుత్వం 13 గొర్రెల యూనిట్లను మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ గొర్రెల యూనిట్లను శుక్రవారం సర్పంచ్ భూమిక లబ్ధిదారులైన యాదవులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ సబ్సిడీ గొర్రెలతో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు. ఉప సర్పంచ్ శేఖర్, ఎంపీటీసీ మమత, సాయిలు, సాగర్, యాదవులు పాల్గొన్నారు.

బోధన్

'చట్టం దృష్టిలో అందరూ సమానులే'

నవీపేట, జనవరి 5: రాజ్యాంగం ప్రకారం చట్టం దృష్టిలో అందరూ స మానులే, ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఇవ్వబడ్డాయని తహసీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం నవీపేటలోని తడగాంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ నిర్వహించాలి

నవీపేట, జనవరి 4: మండలంలోని అభంగపట్నం గ్రామ పంచాయతీ పక్కనే ఉన్న తాగునీటి ట్యాంకులో క్లోరినేషన్ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాగునీటి ట్యాంకు పైకి ఎక్కడానికి ఉన్న ఇనుప నిచ్చెన మెట్లు పలుచోట్ల విరిగిపోయాయి. దీంతో గత ఆరు మాసాలకు పైగా తాగునీటి ట్యాంకులో క్లోరినేషన్ చేపట్టడం లేదు. ప్రస్తుతం తాగునీటి సరఫరాలో చిన్నచిన్న పురుగులు, పాకురు వస్తున్నాయని, ఈ నీటిని తాగితే గ్రామస్తులు రోగాల బారినపడే ప్రమాదముందని స్థానికులు పేర్కొన్నారు. తాగునీటి ట్యాంకులో క్లోరినేషన్ చేపట్టాలని పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అభంగపట్నంలోని తాగునీటి ట్యాంకులో క్లోరినేషన్ చేపట్టడంతోపాటు ట్యాంకు పైకి నీటిని తీసుకెళ్లే పాకురు పట్టిన పైపును తొలగించి నూతన పైపును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అభంగపట్నంలోని తాగునీటి ట్యాంకు



పైపునకు పాకురు పట్టిన దృశ్యం

మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

బోధన్, జనవరి 5: బోధన్ మాజీ ఎంపీపీ ఇస్లాంపూర్ శంకర్ కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. మూడు రోజుల క్రితం శంకర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ గంగా శంకర్, పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, గణపతిరెడ్డి, పోతరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ చీల శంకర్, మందర్న రవి, సంజీవ్‌రెడ్డి, శివరాజ్ పటేల్, అశోక్ తదితరులు ఉన్నారు.



మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి

నవీపేటలో...

నవీపేట, జనవరి 5: మండలంలోని కమలాపూర్, నవీపేట, కోస్లిలో పలువురు నాయకులను శుక్రవారం మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. కమలాపూర్, నవీపేటలలో అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ నాయకులను పరామర్శించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోస్లి మాజీ సర్పంచ్ గోవింద్‌రావు దేశ్‌ముఖ్ కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించారు.

'ఇంకా ఏవైనా భూ సమస్యలుంటే ఫిర్యాదు చేయండి'

ఎడపల్లి, జనవరి 5: గ్రామాల్లో ఇంకా ఏవైన భూ సమస్యలుంటే స్థానిక రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేసుకోవాలని తహసీల్దార్ లత అన్నారు. శుక్రవారం మండలంలోని ఠాణాకలాన్‌లో భూ ప్రక్షాళన సర్వేలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామంలో చనిపోయిన వ్యక్తుల పై ఉన్నభూమిని వారి కుటుంబసభ్యులకు మారుస్తు ధృవీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం గ్రామ శివారులోని డీ-46, 47 కాలువలను సందర్శించారు. డీ-47కాలువ కింది ఒకటో ఉపకాలువ తూము వద్ద పనులు నాణ్యతగా చేపట్టలేదని కాలువ వదిలితే తెగడం ఖాయమని రైతులు తహసీల్దార్ లతకు, అక్కడే ఉన్న ఇరిగేషన్ ఏఈ షరీఫ్‌లకు చెప్పారు. వెంటనే వాటి మరమ్మతు పనులు చేపట్టాలని తహసీల్దార్ ఏఈకి ఆదేశించారు. అనంతరం గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేసి కేంద్రాల నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఎడపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 10మందికి హక్కు పత్రాలను డిప్యూటీ తహసీల్దార్ రోజ అందజేశారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు పూల్‌సింగ్, బోజన్న, ప్రకాష్, సర్పంచులు శంకర్‌నాయుడు, అబ్బయ్య, ఎంపీటీసీ అకుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలం కబ్జాపై సర్వే

రుద్రూరు, జనవరి 5: మండల కేంద్రంలోని జేఎన్‌సీ కాలనీ వద్ద శ్మశాన వాటిక కబ్జాకు గురవుతుందని స్థానిక నాయకులు శుక్రవారం డివిజన్ స్థాయి సర్వేయర్ శ్రీనివాస్ శ్మశాన వాటిక స్థలంపై విచారణ జరిపి హద్దులు గుర్తించారు. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ శ్మశాన వాటికను ఎవరైనా కబ్జాలు చేస్తే క్రిమినల్ కేసులు పెట్టిస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పత్తిలక్ష్మణ్, స్థానిక ఉప సర్పంచ్ నర్సయ్య, వీఆర్వో మెహబూబ్ తదితరులున్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన మానిటరింగ్ అధికారులు

రెంజల్, జనవరి 5: మండలంలోని పలు పాఠశాలల్లో రాష్ట్ర విద్యా మానిటరింగ్ అధికారులు తనిఖీ చేశారు. శుక్రవారం మోడల్ పాఠశాల, ప్రైమరీ పాఠశాలలోని పలువురు చదవడం, రాయడం విషయాలపైన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యా తీరు తదితర అంశాలపై పరిశీలన చేశారు. విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం, తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. జిల్లాలో ఏడు బృందాలుగా విడిపోయి శుక్రవారం, శనివారం రెండు రోజులు తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంఈవో గణేష్‌రావు ఉన్నారు.

ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

వర్ని, జనవరి 5: అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు ట్రాక్టర్‌తో ఢీ కొట్టి వీఆర్‌ఏను హతమార్చిన ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని వర్ని మండల వీఆర్‌ఏలు డిమాండ్ చేశారు. శుక్రవారం వర్ని తహసీల్దార్ హరిబాబుకు వినతి పత్రం అందించారు. కామారెడ్డి జిల్లాలో అధికార పార్టీ నేతలు ఇసుక దందాలో పెట్రేగిపోతున్నారని విధి నిర్వహణలో భాగంగా అడ్డుకున్న వీఆర్‌ఏ సాయిలును అకారణంగా చంపేశారని వాపోయారు. కామారెడ్డి జిల్లా పోలీసులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

'నిందితులను శిక్షించాలి'

ఎడపల్లి, జనవరి 5: పిట్లం మండలం కారెగాంలోని కంబాపూర్ వీఆర్‌ఏ హత్యకు కారకులైన ఇసుకాసురులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక వీఆర్‌ఏలు నిరసన తెలిపి వినతిపత్రాన్ని తహసీల్దార్ లతకు అందజేశారు. హత్యకు గురైన వీఆర్‌ఏ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఉద్యోగ అవకాశంతో పాటు అన్ని రకాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. రమేష్, పోశెట్టి, విఠల్, కరుణాకర్, రఫీక్, యుసుఫ్, సాయిలు ఉన్నారు.

'ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలి'

రుద్రూరు, జనవరి 5: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను సమష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీటీసీ పటెపు రాములు అన్నారు. మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో శుక్రవారం గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కోసం సమిష్టి కృషితో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీటీసీ కోరారు.

అవీ.. ఇవీ..

'రోడ్డు ట్రాన్స్‌పోర్టు బిల్లును వెనక్కి తీసుకోవాలి'

బోధన్‌రూరల్, జనవరి 5: రోడ్డు ట్రాన్స్‌పోర్టు బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శుక్రవారం బోధన్ ఆర్టీసీ డిపో ఎదుట టీఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రోడ్డు ట్రాన్స్‌పోర్టు బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రయివేటీకరణ చేయకుండా నిలిపివేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సంజీవ్‌రెడ్డి, దయానంద్, కె ఎన్ రావు, అలీఫొద్దీన్, శంకర్‌రావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక పనులకు భూమిపూజ

ఎడపల్లి, జనవరి 5: మండలంలోని కుర్నాపల్లి గ్రామశివారులో ఉపాధిహామీ పథకం, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన రూ.12 లక్షలతో నిర్మించే శ్మశానవాటిక పనులకు శుక్రవారం ఎంపీపీ రజితయాదవ్ భూమిపూజ చేశారు. స్వర్గ దామం పనులను ప్రణాళిక బద్ధంగా, నాణ్యతగా చేపట్టాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్ సావిత్రిరవీందర్‌గౌడ్, ఎంపీటీసీ పరిగె అనిత సాయిలు, పీఆర్‌ఏఈ స్రవంతి, ఉపాధిహామీ టీఏలు తదితరులున్నారు.

'వికలాంగులకు రూ. ఐదువేల పింఛన్ అందజేయాలి'

బోధన్, జనవరి 5: వికలాంగులకు ప్రభుత్వం రూ.ఐదువేల పింఛన్ అందజేయాలని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 వికలాంగుల చట్టం అమలుకు ప్రభుత్వం వెంటనే ప్రణాళికలు రూపొందించాలన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో వికలాంగులకు 5 శాతం కోట కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా కార్యదర్శి యేశాల గంగాధర్, ఎన్‌పీఆర్డీ జిల్లా నాయకులు గైని రాములు, ఎస్‌కె నజీర్, దేవదాసు, నాగమల్లేశ్వరి, వెంకటేశ్వర్‌రెడ్డి, పంచరాం, మంజుల, రమణరెడ్డి పాల్గొన్నారు.

కొత్తపల్లి, హెగ్డోలిలో గ్రామసభలు

కోటగిరి, జనవరి 5: మండలంలోని కొత్తపల్లి, హెగ్డోలి గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. కొత్తపల్లిలో 40 వన్ బీ పత్రాలు, హెగ్డోలిలో 70వన్ బీ పత్రాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ కృష్ణదత్తు మాట్లాడుతూ భూ ప్రక్షాళన సర్వేలో గుర్తించిన తప్పులను రైతులు సరిచేసుకుని తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వీఆర్వోలు బాబు, పోశెట్టి, నాయకులు కృష్ణారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్‌పై దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవీపేట, జనవరి 5: కోటగిరి మండలం పోతంగల్ గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ అలీపై కత్తితో దాడిచేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి మండల పరిషత్, మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీపేట పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీకి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ హరిసింగ్, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, తదితరులు పాల్గొన్నారు.

'కేజీబీ హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి'

రెంజల్, జనవరి 5: మండల కేంద్రంలోని కేజీబీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమతపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా సెక్రెటరీ వేణు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రేణుకా చౌహాన్‌కు వినతి పత్రం అందజేశారు. సమగ్ర విచారణ జరిపించి బాధితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

ఇంటర్వ్యూ

పదో తరగతి సిలబస్ పూర్తయింది



నరేష్‌కుమార్, ఎంఈవో, కోటగిరి

ఆంధ్రజ్యోతి: మండలంలో పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణతకు ఎలాంటి కృషి చేస్తున్నారు?

ఎంఈవో: మండలంలోని ఆరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదవ తరగతి సిలబస్ పూర్తయింది. పాఠశాలల్లో ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదు?

ఎంఈవో: పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: మండలంలోని పలు పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఈవో: పలు పాఠశాలల్లో తాగునీటి సమస్యను గుర్తించి బోర్లు వేసేందుకు ప్రతిపాదనలు పంపాము. పలు పాఠశాలల్లో గ్రామ పంచాయతీ ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పైప్‌లైన్ వేయించాము.

-కోటగిరి

నిజామాబాద్ అర్బన్

నిజామాబాద్ దక్షిణం - నిజామాబాద్ ఉత్తరం

మార్కెట్

టమాట	రూ. 04	కాకరకాయ	రూ. 15	క్యాప్సికం	రూ. 15
బెండకాయ	రూ. 25	మునగకాయ	రూ. 60	గాజరుగడ్డ	రూ. 20
బీరకాయ	రూ. 25	వంకాయ	రూ. 11	పచ్చిమిర్చి	రూ. 20
దొండకాయ	రూ. 10	పాలకూర	రూ. 07	నిమ్మకాయ	రూ. 09
బిన్నీసుకాయ	రూ. 8	మెంతికూర	రూ. 13	దోసకాయ	రూ. 07
		కొత్తిమీర	రూ. 08	ఆలుగడ్డ	రూ. 08
		పుదీన	రూ. 15	గోబిగడ్డ	రూ. 08

సంక్షిప్తం..

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి

సంకష్ట చతుర్థి పూజలు



సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న మహిళలు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 5: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గణపతి ఆలయాల్లో భక్తిప్రపత్తులతో సంకష్ట చతుర్థి పూజలను నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాల్లో భక్తులు గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గణపతి ఆలయాల్లో సామూహిక సంకష్టహర చతుర్థి పూజలు జరిపారు. సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని విఘ్నేశ్వరుడికి వేద మంత్రాలతో పంచామృత అభిషేకాలు, విశేష గరిక పూజలను జరిపారు. విఘ్నాలను తొలగించి విజయం చేకూర్చాలని కోరుకుంటూ మోదకాలను సమర్పించుకున్నారు.

సార్వజనిక్ గణేష్ ఆలయంలో..

సార్వజనిక్ గణేష్ ఆలయంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం గణనాథునికి అభిషేకం చేసి నూతన వస్త్రాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలోని గోవులకు పూజలు జరిపారు. సాయంత్రం ఆలయం చుట్టూ పల్లకిసేవ చేసి.. గణపతికి సామూహిక దుర్వ అర్చన నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేలేటి పశుపతిశర్మ, రఘుశర్మ, భక్తులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక ఆలయంలో..

పద్మానగర్‌లోగల వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకాన్ని జరిపారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తులు సామూహిక సంకష్ట పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో వంద మందికి పైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రతినిధి చంటయ్య, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మపురిలో..

నగరంలోని బ్రహ్మపురిలో ఉన్న సిద్ధి వినాయకునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అర్చకులు ప్రకాష్ స్వామి ఆధ్వర్యంలో సింధూరాన్ని సమర్పించారు. పుష్పార్చన జరిపారు. సాయంత్రం స్వామికి విశేష పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



సిద్ధివినాయక ఆలయంలో..

ప్రతిపాదనలకే పరిమితమైన అభివృద్ధి

- అధ్వానంగా రోడ్లు, మురుగు కాలువలు
- సమస్యలకు కేరాఫ్ 19వ డివిజన్

పెద్దబజార్, జనవరి 5: నగరంలోని 19వ డివిజన్ సమస్యలకు నిలయంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉండటంతో డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సీతారాంనగర్, ఆనంద్‌నగర్ కాలనీలో గల ప్రాంతాలన్నీ సమస్యలతో సతమతమవుతున్నాయి. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ పదవికాలం మూడేళ్లు పూర్తయినా డివిజన్‌లో మాత్రం అభివృద్ధి పనులు జరగడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీతారాంనగర్ కాలనీలో గల కొంత భాగంలో ఆనంద్‌నగర్ కాలనీలో రోడ్డు పక్కనే డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన మురుగగు కాలువల్లో పూడికలు తీసేవారే లేరు. కల్వర్టుల నిర్మాణం అధ్వానంగా ఉంది. ముఖ్యమైన రోడ్లన్నీ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం తవ్వి వేయడంతో గుంతలమయమై నడవడానికి కూడా వీలు లేకుండా మారాయి. కార్పొరేషన్ సిబ్బంది కనీసం గుంతలను కూడా పూడ్చే తీరిక లేకుండా ఉన్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుంటేనే కాలనీ పరిస్థితి మారుతుందంటున్నారు.



అధ్వానంగా డ్రైనేజీ



మురుగు కాలువ కారణంగా కుంగిన ప్రహరీ



నడిచే దెట్లా సారూ.. ఓ రోడ్డు దుస్థితి ఇది

బీటీ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం

- వుండ్ర చంద్రభూషణ్, కార్పొరేటర్



అశోక్ వీధి నుంచి కొండెంగ హన్మాన్ మందిరం మీదుగా గోల్‌హనుమాన్ నుంచి పెద్దబజార్ వరకు రూ.20 లక్షలతో బీటీ రోడ్డు వేశాం. నగర అభివృద్ధికి ప్రకటించిన వంద కోట్ల రూపాయలతో చేపట్టే పనుల్లో కొత్తగా బీటీ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. పారిశుద్ధ్య సిబ్బందికి సమస్యను తెలిపి వెంటనే పరిష్కరిస్తాం.

'భగవంతుని శరణు వేడుకోవడమే ముఖ్యం'

నిజామాబాద్ కల్చరల్ జనవరి 5: కలియుగంలో భగవంతుని శరణు కోరుకోవడమే అత్యంత ముఖ్యమని ప్రవచకులు శ్యాంసుందరాచార్యులు అన్నారు. నగరంలోని జెండా బాలాజీ మందిరంలో 20రోజులుగా కొనసాగుతున్న తిరుప్పావై ప్రవచనంలో భాగంగా శుక్రవారం భక్తులను ఉద్దేశించి ఆయన ప్రవచం చేశారు. అందరికి దిక్కు ఆ దేవదేవుడైనటువంటి పరమాత్ముడినేని ఆ స్వామి అనుగ్రహం కోసం పరితపించాలని ఉద్బోధించారు. ఇహ లోకంలో దేవతలను ఆరాధించడం వల్ల స్వామి ఆభయంతో కోరిన కోరికలు నేరవేరుతాయని గోదాదేవి తన జీవితం ద్వారా భక్తులకు తెలిపిందని అన్నారు. వేధాల్లో శాస్త్రాల్లో భగవంతుని ఆరాధన ఎంత శ్రేష్టమైందనే విషయాన్ని గోదాదేవి తిరుప్పావై ప్రవచనం ద్వారా భక్తులకు తెలియజేసిందని తెలిపారు. గోదాదేవి భక్తులకు అందించిన తిరుప్పావై ధనుర్మాసం నెల రోజుల పాటు పరాయణం చేయడం ద్వారా కార్యసిద్ధి కలుగుతుందని అన్నారు. అనంతరం ఆలయంలో సాయంత్రం పూజాది కార్యక్రమాలను అర్చకులు వెలగలేటి నాగరాజాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీవైష్ణవ సంఘు క్యాలెండర్ ఆవిష్కరణ

ఇందూరు: జిల్లా చాత్తద శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త చేతుల మీదుగా ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులతో కలిసి క్యాలెండర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ ఆకుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

నిజామాబాద్ కల్చరల్, జనవరి 5: నగరంలోని హమాల్‌వాడి సాయి సంతోషి దేవాలయ పునర్నిర్మాణానికి ప్రముఖ వ్యాపారి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ఆలయ కమిటికి రూ.2 లక్షల ఒక వేయి ఒక వంద యాభై ఒక్క రూపాయలు అందజేశారు. శుక్రవారం ఆలయంలో సంతోషిమాతను దర్శించుకొని నగదును ఆలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు భక్తులకు మానసిక ప్రశాంతతో పాట ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలుగజేస్తాయని అన్నారు. సాయి సంతోషి ఆలయానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని, ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం ఆలయ కమిటీ మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఆర్.ఎల్.నర్సింహా, పాలక మండలి ప్రతినిధులు కూన దయానంద్ గుప్త, పటావర్ శ్రీనివాస్, హరిబాబు గుప్త, గజవాడ ఆగమయ్య, లాభిశెట్టి శ్రీనివాస్ గుప్త, మోటూరి వెంకటేశం గుప్త, విశ్వనాథ గుప్త, ఆలయ అర్చకులు సుభాష్ శర్మ, పార్శి కాశీనాథం గుప్త, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న ధన్‌పాల్

'అపూర్వ'లో ఆకట్టుకున్న క్రాఫ్ట్ ఎగ్జిబిషన్







పెయింటింగ్ వేస్తున్న చిన్నారులు..విద్యార్థులు తయారుచేసిన పరికరాలు.

నిజామాబాద్ అర్బన్, జనవరి 5: కాదేది కవితకు అనర్హం అన్నట్లు.. నగరంలోని అపూర్వ పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలతో రూపొందించిన వస్తువులు ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఖలీల్‌వాడిలో గల అపూర్వ పాఠశాలలో 18వ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యుడు డాక్టర్ బాపురెడ్డి ప్రారంభించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు ఇళ్లలో పనికిరాని వస్తువులు, దుస్తులు తదితరాలతో అందంగా రూపొందించిన గృహ అలంకరణ వస్తువులు తయారుచేసిన విధానం బాగుందని బాపురెడ్డి అన్నారు. చిన్నారులు తమ ఆలోచనలతో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏవిధంగా ఉపయోగించాలో చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కుసుమరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.